Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, ఆగస్టు 27, 2026 | సంపుటి - 20 | సంచిక 328 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

### విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి



వాషింగ్టన్ : పశ్చిమాసియాలో అమెరికా -ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై కొత్తగా దాడులు ఉండవని విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మిత్రదేశాలకు ఈ విషయాన్ని తెలియజేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

తరువాయి 2లో

## కోదాడ వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం




### ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు
### ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం

మృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్ర మత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.




## 22ఎను వెంటనే
# తొలగించాలి

### లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం
### భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ
### రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ
### బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్ : కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు.

2లో

## నేపాల్‌లో ఆకస్మిక వరదలు

### వరదల్లో వందలాది మంది గల్లంతు
### అందులో 105 మంది భీరతీయులున్నట్లు అంచనా
### టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది
### బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం

ఖాట్మండ్ : నేపాల్‌లో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ముంచుకొచ్చిన వరదలు అనేక మందిని పొట్టనపెట్టుకున్నాయి. 105 మంది భారతీయులు కూడా ఈ విపత్తులో గల్లంతయ్యారు. ఓ అంచనా ప్రకారం 1500 మంది గల్లంతయ్యారని అంటున్నారు.





## తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

### అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
### ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు.

2లో

## నిజామాబాద్‌లో ఘనంగా
# మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు



### కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి
### గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
### -ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ : నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం

2లో

## జనవరి1 నుంచి
# రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

### కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
### ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం
### వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి : వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్ర మాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

2లో





## ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.30.66 కోట్లు కేటాయింపు
### 24 దేవాలయాల పునరుద్ధరణకు రూ.17.06 కోట్లు
### టీటీడీ కల్యాణ మండపానికి రూ.2 కోట్లు
### 48 భజన మందిరాలకు రూ.11.60 కోట్లు
### లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు'

మంగళగిరి : ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి.. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి.. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి" అనేది ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం. పిఠాపురం నియోజకవర్గ చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే ఆయన కార్యాచరణ ఇప్పుడు క్షేత్రస్థాయిలో రూపుదాలుస్తోంది. పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకొని

2లో

## ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

అయితే ఇరాన్ వైపు నుంచి మళ్లీ దాడులు ప్రారంభమయితే అమెరికా సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు వెల్లడించారు. దాడులు ఉండవని చెప్పినప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల నుంచి నౌకల రాకపోకలను కట్టడిచేసేలా హర్మూజ్‌లో దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. మరోవైపు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచేలా కొత్త ఆంక్షలతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రో కెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం : సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వేను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేసారు.

## ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

**భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ**

**మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు**

**సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి**

హైదరాబాద్ : కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ఎ÷–లాన్–ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ఎ÷–లాన్–బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

## మొరాయించిన యంత్రం

**బియ్యం పంపిణీలో ఇబ్బందు**

కొత్తగూడెం,ఆగస్ట్26 : సర్వర్ మొరాయించడంతో రేషన్ బియ్యం పంపిణీ నిలిచిపోయి లబ్దిదారులు ఇబ్బందులు పడ్డారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయతీలోని రేషన్ దుకాణం వద్ద లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వెళితే వేలిముద్రలు తీసుకునే యంత్రం మొరాయించింది. దీంతో గంటల కొద్దీ లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వచ్చి పడిగాపులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుండి బాబూరావు, మహంకాళి రామారావు దుకాణం వద్దకు వెళ్లి లబ్దిదారుల ఇబ్బందులను గమనించి డిప్యూటీ తాసీల్దార్‌కు సమాచారం ఇచ్చి ఆయనను అక్కడకు పిలిపించి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండగా సర్వర్ పనిచేయకపోవడం, ఈ నెల 30వ తేదీ వరకే గడువు ఉండడంతో రేషన్ అందని లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి అర్హుడికి బియ్యం అందేవరకు రేషన్ పంపిణీని ఆపవద్దని సర్పంచ్, ఉపసర్పంచ్ అధికారులను కోరారు.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

## 22ఎను వెంటనే తొలగించాలి

లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమిషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22–ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22–ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22–ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్‌ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్‌ఆర్‌ఎస్‌ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. 98 శాతం భూములను తీసేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. సెక్షన్ 22 ఏ కారణంగా చాలామందికి లోన్లు రాలేదని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు బాధపడాలని ప్రశ్నించారు. సెక్షన్ 22ఏ పెట్టింది మీరే.. తీసేయాల్సింది కూడా మీరే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పెట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని నిలదీశారు. మీ తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. మీరే చేసిన తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని అడిగారు. తప్పు చేసింది మీరు.. సరిదిద్దుకోవాల్సింది కూడా మీరేనని పునరుద్ఘాటించారు. ప్రజల నుంచి 30 శాతం కమిషన్లు గుంజుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి బ్రోకర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏజెంట్లు కాలనీల్లో తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు ఒక్క రూపాయి కూడా బ్రోకర్లకు ఇవ్వద్దని సూచించారు. మీ ఆస్తులను కాపాడి మీకు అప్పగించే బాధ్యత మాది అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ మొదలవుతుందని తెలిపారు. అసెంబ్లీలో సెక్షన్ 22ఏపై పోరాడతామని పేర్కొన్నారు. కబ్జాదారులే ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి మీకు న్యాయం చేసే బాధ్యత మాపై ఉందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు

నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి , భజన మందిరాల నిర్మాణం, కళ్యాణ మండపాల ఏర్పాటు కోసం ఏకంగా రూ. 30.66 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆయన నిరంతర పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతోపాటు, పిఠాపురం మహారాజుల కాలం నాటి అనేక పురాతన దేవాలయాలు ఈ ప్రాజెక్టు ద్వారా సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రాలకు ఏటా సుమారు 13.76 లక్షల నుంచి 18.07 లక్షల మంది భక్తులు వస్తుంటారు. సాధారణ రోజుల్లోనే కాకుండా పండుగలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. ఆయా పర్వదినాల్లో రోజుకు 20 వేల నుంచి ఏకంగా 50 వేల మంది వరకు భక్తులు తరలివస్తుంటారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాల ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గతంలో పాడా ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని అన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించారు. అలాగే, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ మాడ వీధుల విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర సామాజిక అవసరాలకు అనువుగా అత్యాధునిక వసతులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో 419 భజన మందిరాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ భజన మందిరాలు కేవలం భక్తి కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నారు. మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతోపాటు ఆలయాల ఆధునికీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, గ్రామీణ సామాజిక వేదికల బలోపేతానికి దోహదపడనున్నాయి.

## నేపాల్‌లో ఆకస్మిక వరదలు

చైనాతో సరిహద్దుకు సమీపంలోని రసువా జిల్లాలోని భోటే కోశీ నదిలో ఒక్కసారిగా వరద పోటెత్తడంతో తీరంలోని అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో నేపాల్‌కు దిగువన ఉన్న బిహార్, యూపీ రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. మరోవైపు, ఈ అకస్మిక వరదలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకస్మిక వరదలు కేవలం గంటల వ్యవధిలోనే విరుచుకుపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఒక్కసారిగా భారీ స్థాయిలో కుండపోత వర్షం కురిసినా, లేదా నదీప్రవాహానికి అడ్డుగా ఉండే కొండచరియలు విరిగి పడిన సందర్భాల్లో కూడా ఆకస్మిక వరదుల దిగువన ఉన్న ప్రాంతాలను ముంచెత్తుతాయి. కొండల్లోని మంచు కరగడంతో ఏర్పడే గ్లేషియల్ సరస్సులు అస్థిరమై ఒక్కసారిగా కిందకు దూసుకొచ్చిన సందర్భాల్లో కూడా లోతట్టు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తుతాయి. అంతెత్తున ఉండే కొండల నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నీటి ప్రవాహానికి తన దారిలో ఉన్న అన్ని నిర్మాణాలను నేలమట్టం చేయగల శక్తి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, రసువా జిల్లాలో వర్షాలకు అవకాశం తక్కువని అక్కడి వాతావరణ శాఖ ముందే అంచనా వేసింది. కానీ నేపాల్‌కు ఎగువన ఉన్న టిబెట్‌లో భారీ వర్షం కురిసిన విషయం శాటిలైట్ చిత్రాల్లో బయటపడ్డట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయమై తమను ముందస్తుగా హెచ్చరించడంలో చైనా విఫలమైందని ఇప్పటికే నేపాల్ జర్నలిస్టు ఒకరు నెట్టింట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాలయాల్లో ఉన్న నేపాల్‌లో భారీ పర్వతాలు, వాటి నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నదులతో ఎల్లప్పుడూ ముప్పు పొంచి ఉంటుంది. ముఖ్యంగా వానాకాలంలో కురిసే వర్షాల కారణంగా కొండ కోనల్లో పోటెత్తే వరదలు చూస్తుండగానే మహోగ్రరూపం దాలుస్తాయి. ఇది చాలదన్నట్టు వాతావరణ మార్పులు పరిస్థితులను మరింత జటిలం చేస్తున్నాయి. భూతాపం పెరుగుతుండటంతో నేపాల్‌లోని కొండలపై మంచు కరిగిపోతోంది. హిమనదాలు కనుమరుగు అవుతున్నాయి. ఫలితంగా కొండలపై భారీ గ్లేషియల్ సరస్సులు ఏర్పడుతున్నాయి. కొండప్రాంతాలు సహజంగా అస్థిరంగా ఉంటాయి. ఇలాంటి ప్రాంతాల్లో కొండచరియుల విరిగిపడ్డా లేక కాస్త ఎక్కువ వర్షం కురిసినా సరస్సులు కట్టలు తెంచుకుని దిగువనున్న ప్రాంతాలను ముంచెత్తే అవకావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నేపాల్‌లో భారీ వర్షాలు అలజడి సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు ఊళ్లను ముంచెత్తుతున్నాయి. ఉధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జిలు, ప్రాజెక్టులు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు మొదలయ్యాయి. అధికారులు 15 హెలికాప్టర్లను రంగంలోకి దించారు. సహాయక సిబ్బంది బుసి, తుసు ప్రాంతాల్లో 20 మందిని రక్షించారు. గాయపడ్డ వారిని మచిలి ట్రైనింగ్ క్యాంప్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే వారు వెంటనే అక్కడినుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు ఇప్పటి వరకు 8 మృతదేహాలను నీటినుంచి స్వాధీనం చేసుకున్నారు.

## జనవరి1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

**అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలు విధించిన కెనెడా**

కెనడా,ఆగస్ట్26 : అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించింది. 27.6 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన.. 700లకు పైగా అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ దేశ పరిశ్రమల శాఖ మంత్రి ఫ్రాంకోయిస్–ఫిలిప్ షాంపేన్ ప్రకటించారు. 25 శాతం సుంకాలు ఉన్న వస్తువుల్లో గృహోపకరణాలు, జున్ను వంటి పాల ఉత్పత్తులు, చేపలు, సముద్రపు ఆహారం వంటివి ఉన్నాయి. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులతో పాటు ఫర్నిచర్, వస్త్రాలకు అత్యధికంగా 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులు, ఉత్పత్తులపై 15, 25 శాతం చొప్పున ప్రతిసుంకాలు విధించింది. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ తాజా ప్రకటన వెలువడింది. అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలతో పాటు, దేశీయ వ్యాపారాలు, కార్మికుల కోసం కెనడా 7.5 బిలియన్ కెనడియన్ డాలర్లతో సహాయ ప్యాకేజీని ప్రకటించింది. 'అమెరికా ప్రతిపాదించిన కొత్త నిబంధనలు కెనడా ప్రయోజనాలకు అనుకూలంగా లేవు. కెనడా నుంచి ఎక్కువ ఆశిస్తున్న అగ్రరాజ్యం.. ప్రతిఫలంగా మాకు చాలా తక్కువ వనరులను ఇస్తోంది. అందువల్లే మా కార్మికులు, వ్యాపారాలు, వ్యూహాత్మక రంగాలు.. జాతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆ దేశంతో చర్చలు నిలివేశాం' అని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కెనడా దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటోందని మరోవైపు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ఆరోపించింది. తాజా సుంకాలతో ట్రంప్ దాని దోపిడీకి ముగింపు పలికారని తెలిపింది. వివక్షపూరితమైన ఆ దేశ వాణిజ్య పద్ధతులను ఇకపై తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. 'చర్చల సమయంలో ఉక్కు, అల్యూమినియం, కలప ఇతర వస్తువులపై భారీ తగ్గింపులు చేపట్టడానికి హామీ ఇచ్చాం. ప్రపంచంలోని ఏ దేశానికీ ఇవ్వని ప్రాధాన్యతను కెనడాకు ఇచ్చాం. అయినప్పటికీ ఒప్పందం నుంచి వైదొలిగారు. చర్చలకు బదులుగా ప్రతీకారాన్ని ఎంచుకున్నారని పేర్కొంది.

## పార్టీ జెండాలు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

కొత్తగూడెం,ఆగస్ట్26 : బీఆర్‌ఎస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే పునాదిరాళ్లు వంటి వారిని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మలను ప్రారంభించి పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అలివిగానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం ఎరువులు ఇవ్వలేని ప్రభుత్వం భేషరతుగా రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగులు మీరా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

### సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర
### అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జనార్



హైదరాబాద్,ఆగస్ట్26 : హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజనీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై పోలీసులకు ఫోన్ దొరికిందని.. వేలికరు కూడా ఆ ఫోన్ తమదే అని +-ఆకెయిస్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ లిలిలి.ఇతిస.ఇనీఱ.తినిలో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి' అని సీపీ సూచించారు.

## మోహన్ భగవత్ కార్యక్రమంపై హమ్దానీ వ్యతిరేకత

### మేయర్ తీరుపై మండిపడ్డ అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్

న్యూయార్క్,ఆగస్ట్26 : న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించనున్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ మమ్దానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని వెలివేసే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారు. ర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు. మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్టు మిల్బెన్ తెలిపారు.

## నేపాల్ ప్రధానికి మోడీ ఫోన్

### వరదలపై ఆరా తీసిన భారత ప్రధాని
### సహాయ సిబ్బందిని పంపుతామని హామీ

న్యూఢిల్లీ,ఆగస్ట్26 : భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జన ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'ప్రధాన మంత్రి బాలేంద్ర షాతో మాట్లాడాను. నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేశాను. ఈ కష్టసమయంలో నేపాల్‌లోని సోదర సోదరీమణులకు భారతదేశ ప్రజలు అండగా ఉంటారు. నేపాల్‌కు సాధ్యమైనంత వరకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. సహాయక, రక్షణ చర్యలపై మా బృందాలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. ఉధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన మెరుపు వరద కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జిలు, ప్రాజెక్టులు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది.

## నేపాల్ వరదలతో భారత్ అప్రమత్తం

### బీహార్, యూపి సీఎంల అత్యవసర చర్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్26 : నేపాల్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటి వరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని, 400 మంది గల్లంతయ్యారని స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు. నేపాల్‌లో భారీ వరదల నేపథ్యంలో బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. వరద నీరు రెండు రాష్ట్రాలకు వ్యాపించే అవకాశం ఉన్నందున నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన బుధవారం అత్యవసర సమావేశం జరిగింది. జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. డ్యామ్‌లు, కరకట్టలపై 24 గంటల నిఘా పెట్టాలని, రాత్రివేళల్లోనూ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో లౌడ్‌స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేయాలని, అత్యవసర పరిస్థితులకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి స్పష్టం చేశారు. నేపాల్ వరదల నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. . ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ముఖ్యమంత్రి యోగి బుధవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. గండక్, నారాయణి నదులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రభావంతో మహారాజ్‌గంజ్, కుషీనగర్ జిల్లాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్థానిక యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

## కళ్ల ముందే నా భార్య చనిపోయింది

### డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం అంటూ ప్రయాణికుల రోదన

సూర్యాపేట,ఆగస్ట్26 : తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదం గురించి బస్సులో ప్రయాణిస్తూ.. తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికుడు చెప్పిన మాటలు వింటే కన్నీళ్లు రాక మానవు. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తుండగా కోదాడ మండలం దుర్గాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీ బ్రేక్ తీసుకున్న అనంతరం బస్సు తిరిగి ప్రారంభమైన గంటలోపే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ క్షతగాత్రుడు చెప్పాడు. వెనుక సీట్లో తన భార్య కూర్చుందని, ప్రమాదంలో ఆమె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని క్షతగాత్రుడు ఆరోపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే పెద్దపెద్ద ఇనుప రాడ్లు బస్సులోని ప్రయాణికులపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని, ఆ గాయాల కారణంగానే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఆరుగురి ప్రాణాలను బలితీసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు. అప్పటికే ప్రమాదానికి గురై రోడ్డుపై ఆగిపోయిన లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన తర్వాత లారీ రోడ్డుపైనే ఆగిపోవడం, ఆ లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వల్లే ప్రాణనష్టం జరిగిందన్నా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రమాదంలో ఆరుగురు ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందారని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. మరో 14 మంది తీవ్ర గాయాలతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 14 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రులకు తల, ఛాతి, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు. బలమైన ఇనుప రాడ్లపై పడటం వల్లే పలువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు.

### పటేల్ పట్వారీ విధానంతో
## భూసమస్యలు తక్కువే

### బిఆర్ఎస్ ధరణితో దోపిడీ మొదలు పెట్టింది
### ప్రభుత్వ సలహాదారు విహెచ్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్26 : గతంలో పటేల్ పట్వారీ విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గతంలో భూ సమస్యలు అంతగా వచ్చేవి కావన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు ఆక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు సూచించారు. ఈ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖి కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్సస్ కులగణనలో బీసీల లెక్క లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన చేపడితే ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.

## టిబెట్ భూకంపంతోనే వరదలు

### నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్

ఖాట్మండ్,ఆగస్ట్26 : టిబెట్‌లో సంభవించిన భూకంపం తమ దేశంలో వరదలకు కారణమై ఉండవచ్చని నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. టిబెట్‌లో కొండచరియలు విరిగి పడి తమ దేశంలోని భోటేకోశీ నదిలో వరదలకు దారి తీశాయని ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు మంత్రి ఖనాల్ వివరించారు. టిబెట్‌లో నేడు ఉదయం 8.37 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు ఏం జరిగిందనే దానిపై నిపుణులు పరిశీలిస్తున్నారు. మరోవైపు, వరదలు ముంచెత్తిన రసువా జిల్లాకు ఆనుకుని ఉన్న టిబెట్ గ్యిరోంగ్ పోర్టు ప్రాంతంపై భారీ వరద విరుచుకు పడ్డ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. +శిపాల్-చైనా సరిహద్దుకు సమీపంలో ముంచుచరియలు, కొండచరియలు విరిగిపడినట్లు శాటిలైట్ ఇమేజీల్లో కనిపించిందని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది అంతకుముందే, లేండే నదికి అడ్డంగా మంచుచరియలు పేరుకుపోవడంతో అక్కడ భారీగా నీరు నిలిచిపోయిందని ఖాట్మాండూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. ఆ తరువాత అకస్మాత్తుగా మంచుచరియలు, కొండచరియలు పడిపోవడంతో ఎగువన ఉన్న లేండే నది నీరు భోటే కోశీ నదిలోకి పోటెత్తి ఆకస్మిక వరదలకు దారి తీసిందని చెప్పారు. ఆ సమయంలోనే టిబెట్‌లో భూకంపం సంభవించిందని వివరించారు. ఈ నేపథ్యంలో పూర్తి ఘటనా క్రమం ఏంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. నేపాల్‌లో ప్రవహించే భోటే కోశీ నదికి లేండే ఓ ఉపనది. ఈ నది టిబెట్‌లో మొదలవుతుంది. సరిహద్దును దాటి నేపాల్‌లోకి ప్రవేశించాక భోటే కోశీ నదిలో కలుస్తుంది. అనంతరం భోటే కోశీ నది మరింత దిగువకు వచ్చేసరికి త్రిశూలీ నదిగా పిలుస్తారు. ఈ క్రమంలో త్రిశూలీ నది నేపాల్‌లోని దేవఘాట్ వద్ద కాళీ గండకి నదిలో కలిసి నారాయణి నదిగా భారత్‌లోకి (బిహార్) ప్రవేశిస్తుంది. భారత్‌లో దీన్ని గండక్ నదిగా పిలుస్తారు. ఇది బిహార్, యూపీల మధ్య సరిహద్దుమీదుగా ప్రవహిస్తూ అంతిమంగా గంగా నదిలో కలుస్తుంది.

## అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

### చెట్టును ఢీకొన్న కారు.. ముగ్గురు దుర్మరణం
### నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం

నిజామాబాద్,ఆగస్ట్26 : అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లారు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీర వుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 28 నుంచి ఇందిరమ్మ ఇళ్ల లాటరీ

### రోజుకు నాలఉఉగు నియోజకవర్గాల్లో నిర్వహణ

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతం తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్ల తదితర కారణాల వలన లాటరీ కేంద్రంల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని వెబ్ సైట్‌లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ బిబిలల.నౌతిబితితీతో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.

## గుండెపోటుతో బిటెక్ విద్యార్థి మృతి

### జిన్నారం గ్రామానికి చెందిన వాడిగా గుర్తింపు

హైదరాబాద్,ఆగస్ట్26 : గుండెపోటుతో బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన పోషన్న, నరసవ్వ దంపతుల కుమారుడు మనోహర్ (24) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం గుండెపోటుతో మనోహర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోషన్న నరసవ్వ దంపతులకు పిల్లలు లేకపోవడంతో మనోహర్‌ను దత్తత తీసుకున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుతూ చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనోహర్ హఠాన్మరణంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## కోడెల మృతి కారకులపై చర్యలు తప్పవు

### గోశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన ఆది

వేములవాడ,ఆగస్ట్26 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ తిప్పాపూర్ గోశాలలో ఐదు కోడెలు మృతి చెందాయి. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. గోశాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గోశాలలో కోడెల సంరక్షణ, నిర్వహణపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తిప్పాపూర్ గోశాలను బుధవారం ఆది శ్రీనివాస్ సందర్శించారు. గోశాలలో పరిస్థితులను పరిశీలించి, కోడెలకు అందుతున్న సంరక్షణ, ఆహారం, వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా గోశాల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. కొత్తగా వచ్చే కోడెల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాతే దానిని ఇతర కోడెలతో కలపాలని సూచించారు. దీనివల్ల వ్యాధుల వ్యాప్తిని అరికట్టే అవకాశం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. అలాగే, పాలు మానేసిన కోడెలను మాత్రమే భక్తులు స్వామివారికి సమర్పించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. గోశాలలో కోడెలకు మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు భక్తుల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. దు కోడెల మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

## కుక్కల బాధకు..రంగునీళ్ల సీసాలు

వేములవాడ,ఆగస్ట్26 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ వీధిలో ఏ ఇంటి ముందు చూసిన రంగు నీళ్ల డబ్బాలే దర్శనమిస్తున్నాయి. ఇదేమిటి అబ్బా అని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే వీధి కుక్కల బాధ నుండి తప్పించుకునేందుకు రంగు నీళ్ల డబ్బాలో వినూత్న ప్రయత్నానికి దిగినట్లుగా తెలిసింది. అయితే వీధి కుక్కలు కాలనీలో విచ్చలవిడిగా తిరుగుతూ ఇంటి ముందున్న చిన్నారులను వృద్ధులను గాయపరచడమే కాకుండా ఇంట్లోకి చొచ్చుకు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

## ఆర్థికపతనం దిశగా..
## అమెరికా ఫస్ట్ నినాదం !

ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి. ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు.వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చునే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

# 'వాణిజ్యం'లో అగ్రరాజ్యం ఏకపక్ష ధోరణి



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరికి విసిగి వేసారి వాణిజ్య చర్చల నుంచి కెనడా చివరి నిమిషంలో వైదొలగడంతో ఇరుదేశాల మధ్య మొదలైన వాణిజ్య యుద్ధం క్రమంగా ముదురుపాకాన పడుతోంది. తమ దేశానికి కెనడా నుంచి దిగుమతి అయ్యే 20వేల కోట్ల రూపాయల విలువైన వస్తువులపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ తాజాగా ప్రకటించడంతో కెనడా డాలర్ విలువ అకస్మాత్తుగా పతనమైంది. దీంతో డాలర్‌కు డాలర్‌తో జవాబిచ్చేందుకు కెనడా కూడా సిద్ధమవుతోంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సెప్టెంబర్ 8 నుంచి తాము కూడా ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు కెనడా ప్రధాని ఇప్పటికే ప్రకటించారు. రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టాక ట్రంప్ కెనడాతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఆ దేశాన్ని తమ 51వ రాష్ట్రంగా చేసుకోవాలనేది ఆయన చిరకాల వాంఛ. ఆ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో బయటపెట్టారు కూడా. ఇక సుంకాల సంగతి సరేసరి. కెనడా తమ పొరుగు దేశమన్న ఇంగితం లేకుండా, తమ అతి పెద్ద వాణిజ్య భాగస్వామి అనే స్పృహ లేకుండా భారీ సుంకాల విధింపునకు సిద్ధమైన ట్రంప్ వైఖరి కెనడా దేశీయులకు కంటగింపుగా మారింది. అమెరికాకు వ్యతిరేకంగా వారంతా సంఘటితమై స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలంటూ ఉద్యమిస్తున్నారు. దాదాపు ఏడాదిన్నర క్రితం కెనడా ప్రధానిగా ఎన్నికైన మెక్ కార్నీ సైతం ప్రజాభీష్టానికి అనుగుణంగా అమెరికా పట్ల కఠిన వైఖరిని కనబరుస్తున్నారు. ఉభయ దేశాల మధ్య ఏళ్ల తరబడి కొనసాగుతున్న పటిష్ఠమైన వాణిజ్య బంధాన్ని తెంచుకోవడం వల్ల తమకే నష్టమనే విషయం తెలిసినా, తమ ప్రతినిధి బృందాన్ని మధ్యలోనే చర్చలు విరమించుకుని వెనక్కు రావలసిందిగా ఆయన ఆదేశించడాన్ని బట్టి కెనడా సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలన్న స్థిర నిర్ణయం ఆయనలో కనిపిస్తోంది. అమెరికా- కెనడా మధ్య ఏటా 900 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతున్న నేపథ్యంలో ఈ సుంకాల యుద్ధం ఇరుదేశాలకూ నష్టదాయకమే. ఆటోమొబైల్ నుంచి వ్యవసాయం వరకు, ఇంధనం నుంచి పారిశ్రామిక ఉత్పత్తుల వరకు రెండు దేశాల మధ్య సరఫరా గొలుసులు ఎంతో పటిష్ఠంగా ఉన్నాయి. తాజా పరిణామాల కారణంగా ఇవి తెగిపోతే ఉత్పత్తిదారులే కాదు, వినియోగదారులు కూడా నష్టపోతారు. సుంకాలతో ప్రపంచ దేశాలను లొంగదీసుకోవాలన్న ట్రంప్ వైఖరి పట్ల అమెరికన్లు సైతం సంతోషంగా లేరు. పైపెచ్చు, ట్రంప్ విధిస్తున్న భారీ సుంకాలను అక్కడి న్యాయస్థానాలు పలు సందర్భాల్లో తప్పుపట్టాయి. ఇతర దేశాలనుంచి వసూలు చేసిన సుంకాలను వెనక్కు ఇవ్వమని ఆదేశించాయి. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం అధ్యక్షుడికి విస్తృతంగా సుంకాలు విధించే అధికారాన్ని కట్టబెట్టదంటూ అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కుండబద్దలు కొట్టినట్లు చెప్పినా, ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోవడమే విచిత్రం. ఒక చట్టం కాదంటే మరొక చట్టాన్ని ఆసరా చేసుకుని సుంకాల వడ్డింపునకే ఆయన మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల ప్రపంచ దేశాలతో అమెరికా సంబంధాలు బలహీనపడుతున్నాయి. మిత్రదేశాలపై కూడా సుంకాల కొరడా ఝుళిపించడం వల్ల అమెరికా విశ్వసనీయత దెబ్బతింటోంది. ట్రంప్ విధానాల వల్ల ఇతర దేశాలే కాదు, అమెరికా సైతం నష్టపోతోందన్న సంగతి విస్మరించరానిది. అగ్రరాజ్యంతో భారత్ వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో కెనడాతో ఆ దేశం వ్యవహరించిన తీరు మనకు ఒక హెచ్చరిక కావాలి. చర్చలు చివరి దశలో ఉండగా కొత్త షరతులు విధించారని, వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే తమ సామర్థ్యాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించారని సాక్షాత్తూ కెనడా ప్రధాని అమెరికాపై చేసిన ఆరోపణలను తేలిగ్గా కొట్టిపారేయలేం.అదే సమయంలో తమతో వాణిజ్యం నెరిపే దేశాలను ట్రంప్ ఎంత హీనంగా చూస్తారో కూడా తేటతెల్లమైంది. కెనడాతో తమకు పని లేదని, వారికే తమ అవసరం ఉందంటూ, వారు 95 శాతం వ్యాపారం తమతోనే చేస్తారన్న ట్రంప్ మాటలలో నియంతృత్వ ధోరణి కనబడుతోంది. ఒప్పందం అనేది ఉభయతారకంగా ఉండాలే తప్ప చర్చల్లో పాల్గొన్న ఎదుటి దేశం తమకు లోబడి ఉండాలన్న అమెరికా వైఖరి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. అమెరికా ఫస్ట్ పేరిట ప్రపంచ దేశాలను బెదిరించడం కంటే, తమ దేశ ప్రయోజనాలను ప్రపంచ ప్రయోజనాలతో సమన్వయం చేసుకోవడం తమకూ లాభదాయకమనే వాస్తవాన్ని ట్రంప్ ఇకనైనా గుర్తించాలి.

## రష్యాలో ఇంటిలిజెన్స్ చీఫ్ పర్యటన

### సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్య పర్యటన

వాషింగ్టన్ : ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నిన్న రష్యా లో అగ్రరాజ్య సైనిక విమానం ఒకటి ల్యాండ్ అవడం మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఆ విమానంలో వచ్చింది రాట్‌క్లిఫ్ అని తాజాగా బయటికొచ్చింది. రాట్‌క్లిఫ్ పర్యటనకు ముందు మాస్కోపై డ్రోన్లు, క్షిపణి దాడులు ఆపాలని ఉక్రెయిన్‌ను అమెరికా కోరింది. తమ సీనియర్ అధికారి ఒకరు రష్యాలో పర్యటించ నున్నారని గత సోమవారం అగ్రరాజ్యం నుంచి తమకు సమాచారం వచ్చిందని కీవ్ వెల్లడించింది. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. అయితే, ఈ పర్యటనకు ఆయన సైనిక రవాణా విమానాన్ని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలిటరీ విమానం బోయింగ్ సి-17 గ్లోబ్‌మాస్టర్-3.. వ్నుకోవ్ విమానాశ్రయంలో దిగగానే దౌత్య నంబరు ప్లేట్లతో ఉన్న కాన్వాయ్ అక్కడకు చేరుకున్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటనలో రాట్‌క్లిఫ్ ఎవరిని కలిశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. ఆ విమానం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని, క్రెమ్లిన్‌లో ఈ వారం అమెరికా ప్రతినిధులతో సమావేశాలకు సంబంధించి ప్రణాళికలు కూడా లేవని పేర్కొన్నారు. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉంది. మరోవైపు, నాటో సభ్య దేశంలో రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థ ఇటీవల హెచ్చరించింది. నాటో దేశంపై మాస్కో సైబర్ దాడులు, కోవర్ట్ ఆపరేషన్‌లు లేదా చిన్న స్థాయి సైనిక దురాక్రమణ చేపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. దాని గురించి చర్చించేందుకు సీఐఏ చీఫ్ వచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సయమంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. నాడు సీఐఏ డైరెక్టర్ నేరుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం జరిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, అగ్రరాజ్యం మాటను పెడచెవిన పెట్టిన మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## భూతనాథ సరస్సులో ఆరు మృతదేహాలు లభ్యం

### పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు

బెంగళూరు,ఆగస్ట్26 : కర్ణాటకలోని భూతనాథ సరస్సులో ఈ రోజు ఉదయం ఆరు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయా అని పోలీసులు గాలిస్తున్నారు. ప్రముఖ చారిత్రక పట్టణమైన బాదామిలో గుహాలయాలకు కింది భాగంలో భూతనాథ సరస్సులో స్థానికులు బుధవారం ఆరు మృతదేహాలను గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సరస్సులో ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమైన సరస్సు ప్రముఖ పర్యటక ప్రాంతం అయినందున దీనిని వీక్షించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు సరస్సులో పడి చనిపోయారా?, ఏమైనా ఆత్మహత్యా కోణమా?, ఎగువ నుంచి ఏమైనా కొట్టుకొచ్చాయా?, వీరితోపాటు ఇంకెవరైనా ఉన్నారా?, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారా? అనే దిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

## అమెరికా మరో దుందుడుకు చర్య
### వీసా ఇంటర్వ్యూల నిలిపివేత


వాషింగ్టన్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ విధానాలతో వలసదారుల్ని వణికిస్తున్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను అర్ధంతరంగా నిలిపివేసింది. కొన్ని షెడ్యూల్డ్ ఇంటర్వ్యూలను రద్దు చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, దానిలో భాగంగానే వీసా అపాయింట్‌మెంట్ల సర్దుబాటు జరుగుతుందని అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే ఇంటర్వ్యూలు షెడ్యూల్ అయిన దరఖాస్తుదారులకు రద్దుపై మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రీషెడ్యూలింగ్ సమయం గురించి త్వరలో తెలియజేయనున్నారు. రాయబార కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న శిక్షణ కార్యక్రమం దేని గురించి, అది ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై విదేశాంగ శాఖ పూర్తి వివరాలు వెల్లడించలేదు. అయితే.. యూఎస్ ప్రభుత్వ పథకాలపై ఆధారపడే అవకాశం ఉన్న దరఖాస్తుదారులను కాన్సులర్ అధికారులు వడపోసి, తొలగించేలా ఈ శిక్షణా కార్యక్రమం ఉండనున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా బెదరింపులను ఎవ్వరూ లెక్క చేయరు

### ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాగేర్ గాలిబఫ్ హెచ్చరిక

టెహ్రాన్,ఆగస్ట్26 : ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై మరిన్ని ఆంక్షలు విధిస్తామనే అమెరికా హెచ్చరికలపై ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ఇతర దేశాలను శాసించే స్థితిలో లేదని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా పెద్ద పెద్ద హెచ్చరికలు చేస్తుంటుందని, వాటిని ప్రపంచంలోని ఏ దేశాలూ పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ఆ విషయం అమెరికాకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు.. తమ వైఖరిని స్పష్టంగా తెలిపాయని గాలిబఫ్ చెప్పారు. ఇటీవల అమెరికా మంత్రి స్కాట్ బెసెంట్ ఇరాన్‌తో ఆర్థిక లావాదేవీలు కొనసాగించే దేశాలు, సంస్థలపై కొత్త ఆంక్షలు విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే చర్యలకు అమెరికా శ్రీకారం చుట్టింది. అయితే అమెరికా ఒత్తిళ్లకు తాము తలొగ్గబోమని గాలిబఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇరాన్-అమెరికా మధ్య ఆర్థిక, దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాలాన్ని వశం చేసుకోవడం దుర్లభం !



ఆధ్యాత్మికం

తిరుమల : కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవ లసిందే. కాలానికి లొంగకుండా బతకగలి గినది ఈ సృష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ మద్ రామాయణంలో కాలం గురించి చెబుతూ...' కాలోహి దురతి క్రమః' అంటారు మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం... లోకంలోఎవరికీ సాధ్య పడదు?అని. సాధారణ సిద్దాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే. కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతు డిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది ? కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాడు.

# వదలని ప్లాస్టిక్ భూతం ప్లాస్టిక్ పై నియంత్రణ కరువు

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- అధికారుల తనిఖీలు శూన్యం
- అవగాహన కల్పిస్తేనే మేలు ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం



**లక్షెట్టిపేట, ఆగస్టు 26 (ది క్రైమ్ న్యూస్):** ప్లాస్టిక్.. ప్లాస్టిక్.. ప్లాస్టిక్. ఇది మట్టిలో కలిసిపోదు. నీటిలో కరగదు. అలాగే ఉంచితే మనుషుల ఆరోగ్యానికి పెను ముప్పు తప్పదు. అలా అని కాల్చితే ఇంకా ప్రమాదం. దశాబ్దాలుగా ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నామంటూ ప్రభుత్వాలు ప్రకటించడం.. ఇదంతా మామూలే అని ప్రజలు వినియోగించడం సర్వసాధారణం అయింది. ఈ నిర్లక్ష్యం కారణంగా ఇటు ప్రజల ఆరోగ్యం.. అటు మూగజీవాల ప్రాణాలకూ ముప్పు ఏర్పడుతోంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం కానీ.. అధికారులు కానీ ఆశించిన స్థాయిలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించగలిగారా..? అంటే ఈ ప్రశ్నకు సమాధానం కరువే. నిషేధపు ఉత్తర్వులు జారీ చేయడం, ఆ ఉత్తర్వులు అమలవుతున్నాయా.. లేదా? అనే పర్యవేక్షణ కొరవడడం ఫలితంగా ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. లక్ష్యానికి అనుగుణంగా అధికారులు కార్యాచరణ రూపొందించడంలో విఫలమవుతున్న కారణంగానే ప్లాస్టిక్ నిషేధం కాగితాలకే పరిమితమవుతోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పాలిథిన్ (ప్లాస్టిక్) వినియోగం సగటు మనిషి జీవితంలో ఒక భాగమైంది. ఫలితంగా పర్యావరణానికి విఘాతం ఏర్పడుతోంది. ప్లాస్టిక్ నివారణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ప్లాస్టిక్ నిషేధపు ఉత్తర్వులు జారీ చేసినా, అవి ఎక్కడా అమలకు నోచుకోవడం లేదు. ఈ విషయాన్ని గమనించిన ప్రభుత్వం పురపాలికల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని దశలవారీగా అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని నిర్ణయించి అందుకు తగ్గట్టు చెత్త సేకరణ వాహనాలను సైతం సమకూర్చింది. దీనికి తోడు మున్సిపల్ అధికారులు సైతం అప్పట్లో రంగంలోకి దిగి వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్లాస్టిక్ కవర్లు వినియోగించే వారిపై జరిమానాలు విధించారు. ఈ పరిణామాలతో పురపాలికల్లో మార్పు వస్తుందని ఆశించారు. కానీ, అధికారుల పర్యవేక్షణ కరవైపోవడంతో సమస్య మళ్లీ మొదటికే వచ్చింది. ఉదయం నుంచి రాత్రి వరకు ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో రోగాల బారిన పడుతున్నారు. ఇంటి బయట ఏది తిన్నా తెలియకుండానే ప్లాస్టిక్ పై ఆధారపడాల్సి వస్తుండటంతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అంతే కాదు దానిని వినియోగిస్తున్న ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తోంది. ప్లాస్టిక్ వినియోగంపై సంబంధిత అధికారులు ప్రజల్లో చైతన్యం తీసుకరావాల్సి ఉంది కాని, అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై కనీస అవగాహన కల్పించలేని స్థితిలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. **పెరిగిన ప్లాస్టిక్ వినియోగం** లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఏర్పాటు తర్వాత దినదినాభివృద్ధి చెందుతోంది. ఈక్రమంలో పట్టణంలో వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. గ్రామాల్లో, పట్టణాల్లో ప్లాస్టిక్ ను కిరాణం, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, పండ్ల దుకాణాలు, చిరు వ్యాపారులు, చికెన్ సెంటర్లు, చేపలు విక్రయించే వారు ప్లాస్టిక్ ను అడ్డు అదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుంది. 75 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వ్యాపారులు గ్రామాల్లో, పట్టణాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజలు వాటిని వినియోగిస్తున్నారు. దీంతో నిషేధిత ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది. దీనిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. **ప్రభుత్వ నిబంధనలకు గండి...** గుడికి, బడికి వెళ్లినా, బజారుకు, కిరాణం షాపునకు, హోటల్స్ కి పోయినా, మార్కెట్ కు వెళ్లినా.. ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ కవర్లతో దర్శనం ఇస్తున్నారు. అంతలా ప్రస్తుతం మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. మానవాళితో పాటు పర్యావరణానికి కీడు చేస్తున్న ప్లాస్టిక్(ఒక్కసారి వాడి పారేసే వివిధ రకాల వస్తువులను) బ్యాన్ చేయాలని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వెంటనే నిషేధించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే 75 మైక్రాన్ల లోపు మందం గల ప్లాస్టిక్ ను వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నా వ్యాపారులు, ప్రజలు పాటించడం లేదు. ప్రస్తుతం 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్ ను వినియోగించకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు పాటించడం లేదు. **ప్రత్యామ్నాయానికి చర్యలేవి..** సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధిస్తే వాటి స్థానంలో జూట్ బ్యాగులను, క్లాత్ బ్యాగులను అందుబాటులో ఉంచాలి. అయితే అలాంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఎవరూ చూపడం లేదు. సేంద్రియ పత్తి, వెదురు, చెక్క మట్టి పింగాణీ, ప్రకృతిలో త్వరగా కలిసిపోయే ప్లాస్టిక్తో చేసిన వస్తువులను వాడాలి. మట్టి, పింగాణీ పాత్రలను ఆహారం నిల్వ చేయడానికి వినియోగించుకోవచ్చు. ప్రకృతిలో త్వరగా కలిసిపోయే కంపోస్టబుల్ కవర్లను చెత్తబుట్టలో వాడే కవర్లుగా, కాగితపు కప్పులకు వాడే పైపూతగా, పండ్లు, ఆహార పదార్థాలు, హోటళ్లలో పార్సిళ్లకు, పంట పొలాల్లో మట్టిని కప్పేందుకు తదితర వాటికి వీటిని వాడుకోవచ్చు. అయితే ప్రస్తుతం వీటి తయారీలు దేశంలో ఎక్కడా కనిపించడం లేదు. మొత్తం ప్లాస్టిక్ మయమైంది. ప్లాస్టిక్ మహమ్మారిని అరికట్టాలంటే ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. **పట్టించుకోని పాలకులు...** ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజలు మార్కెట్లో ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసినా వాటిని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకెళ్తున్నారు. చివరకు టీ, కాఫీ పార్సిళ్లు కూడా ప్లాస్టిక్ కవర్ల ద్వారానే తీసుకెళ్తున్నారు. అంటే మనం ప్లాస్టిక్ను ఏ స్థాయిలో వినియోగిస్తున్నామో అర్థమవుతోంది. ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం అంటూ పాలకులు, అధికారులు గ్రామాల్లో తిరిగి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి హడావిడి చేయడం.. అక్కడక్కడా గోడలపై కొటేషన్లు రాయడం, ప్లాస్టిక్ నిషేధం అంశాన్ని కేవలం కాగితాలకు, ఫ్లెక్సీలకు మాత్రమే పరిమితం చేశారు. అన్ని శాఖల అధికారులు గతంలో జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధంపై ఇటు వ్యాపారులకు అటు ప్రజలకు అవగాహన కల్పించారు. కొన్ని దుకాణాలకు వెళ్లి తనిఖీలు చేసి 2018చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడంతోపాటు జరిమానాలు సైతం విధించారు. ఆ కొద్ది రోజులు మాత్రమే ప్లాస్టిక్ పై నిషేధం కొనసాగింది. ఆ తర్వాత అధికారులు తనిఖీ చేయకపోవడంతో మళ్లీ అన్ని దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను యథేచ్ఛగా వాడుతూనే ఉన్నారు. చికెన్, మటన్ కు సైతం నాణ్యతలేని కవర్లను వినియోగిస్తున్నారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని నిబంధన ఉన్నా ఏ ఒక్కరూ పాటించడం లేదు. వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో లేకుండా నిబంధనలు కఠినతరం చేయడంతోపాటు వినియోగదారులు ఇళ్ల వద్ద నుంచే బ్యాగులను తీసుకొచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అధికారుల తనిఖీలు శూన్యం మండల వ్యాప్తంగా పద్దెనిమిది గ్రామాలున్నాయి. పట్టణ కేంద్రాన్ని మొదలుకుని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా దుకాణాలు వెలుస్తున్నాయి. ఏ దుకాణం లో చూసినా, ప్లాస్టిక్ బ్యాగులే దర్శనమిస్తున్నాయి. పైగా ప్రజలు కూడా బ్యాగులు తీసుకెళ్లడం మరిచిపోయారు. అయితే అధికారులు పట్టణంలో అధికారులు కనీస తనికీలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన చర్యలు కల్పించని కారణంగా వినియోగం పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం 2022 లో జూలై నుంచి పూర్తిస్థాయి లో ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు. పర్యావర ణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసు కోలేకపోవడంతో వాటి వినియోగం విపరీతంగా పెరిగింది. ఇప్పటికైనా అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై దృష్టిపెట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ వినియోగించకుండా కఠినచర్యలు తీసుకుంటాం. ఆకస్మిక తనిఖీలు చేపడతాం. - విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, లక్షెట్టిపేట లక్షెట్టిపేట పురపాలికలోని వ్యాపారులందరికీ ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడతాం. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి కట్టడిచేస్తాం. వ్యాపారులందరికీ ప్లాస్టిక్ కవర్ల నిషేధం ఉత్తర్వులు జారీ చేస్తాం. ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లు వాడే వ్యాపారులపై జరిమానాలు విధిస్తాం. ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తి స్థాయిలో నివరించాలంటే వాటిని ఉత్పత్తి చేసే కంపెనీలే వాటిని నిషేధిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యం

- కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియ కోసం చాలా అదునాతన సదుపాయాలు
- అధునాతన రోబోటిక్ కిడ్నీ శస్త్రచికిత్సలు
- ఆంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (సి ఏ పి డి), హీమోడయాలసిస్ రోగుల పాలిట వరం
- యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మామిడి ప్రణీత్ రామ్

**మంచిర్యాల, ఆగస్టు 26 ( ది క్రైమ్ న్యూస్):** యశోద హాస్పిటల్స్‌లో కిడ్నీ వ్యాధులకు సంబంధించి అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని బుధవారం పట్టణంలోని ఓ ప్రముఖ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మామిడి ప్రణీత్ రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియ కోసం చాలా అదునాతన సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. కిడ్నీ మార్పిడి (రెనాల్ ట్రాన్స్‌ప్లాంటేషన్) అత్యంత క్లిష్టమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సలు విభిన్న బ్లడ్ గ్రూపులు ఉన్నప్పటికీ విజయవంతంగా నిర్వహించే ఏబిఓ-ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ మార్పిడి స్వాప్ ట్రాన్స్‌ప్లాంట్ విధానాల వల్ల చికిత్స అందిస్తామన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో కూడిన, తక్కువ రక్తస్రావం వేగవంతమైన కోలుకునే అవకాశాన్ని కల్పించే అధునాతన రోబోటిక్ కిడ్నీ శస్త్రచికిత్సలు చేయబడునన్నారు . నిరంతర ఆంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (సి ఏ పి డి), హీమోడయాలసిస్ అత్యవసర/తీవ్ర అనారోగ్యంతో బాధపడే రోగుల కోసం ఉపయోగించే సి ఆర్ ఆర్ టి వంటి అధునాతన డయాలసిస్ సదుపాయాలు ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు, రక్తపోటు (హైపర్ టెన్షన్), ఆధునిక కిడ్నీ స్టోన్ సమస్యకు మేనేజ్‌మెంట్ లేజర్లు షాక్ వేవ్ థెరపీ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. హై బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్థులు కిడ్నీ వ్యాధిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కిడ్నీ సమస్య లు కు చికత్స లేదని, కిడ్నీ




మార్పిడే ఈ సమస్యకు పరిష్కారం అని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధికి డయాలసిస్ అనేది ఒక ఉపశమనం మాత్రమే అన్నారు. రోగులు కిడ్నీ సంబంధిత సమస్యలైన పాదాల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా నిపుణులను సంప్రదించి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తో పాటు పి ఆర్ ఓ మల్లేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బిజెపి కార్యకర్తల ఆర్థిక సహాయం....!



**తిమ్మాపూర్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ కార్యకర్త మద్దూరి చిరంజీవి కుటుంబానికి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ సూచన మేరకు మండల బీజేపీ కార్యకర్తలు కొందరు 16వేల ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సాయాన్ని ఉప్పులేటి జీవన్ ద్వారా స్థానిక కార్యకర్తల సమక్షంలో మృతుని తండ్రి మొండయ్యకు బుధవారం అందించారు. తోటి కార్యకర్త మృతి చాలా భాదాకరమని, ఆ కుటుంబానికి ఏదోరకంగా ఉపయోగపడాలన్న ఉద్దేశ్యంతో సహాయం చేశామని, దీనికి సహకరించిన వాళ్ళకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ బూత్ అధ్యక్షుడు వీణవంక అంజయ్య, రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందే శేఖర్, బండి స్వామి ,పింగళి అమరవర్ధన్ రెడ్డి, ఉప్పులేటి బాబు, ఉప్పులేటి చిరంజీవి, మద్దూరి సుమన్ తదితరులు నగదు అందజేతలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా భగత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం కడప ముహూర్తం

## సంఘం అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి





**కరీంనగర్ టౌన్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లోని భగత్ నగర్‌లో నిర్మిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం భవనానికి కడప ముహూర్తం కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు సంఘం అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి పుల్లయ్య ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన వేద బ్రాహ్మణులచే కడప ముహూర్తం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ భవన నూతన నిర్మాణంలో భాగంగా కడప ముహూర్తం కారుక్రమం ఈరోజు చేశామని భవన పనులను వేగంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన రెడ్డి బాంధవులకు, మిత్రులకు కసిరెడ్డి రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లయ్య ఇంద్రసేనారెడ్డి అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి రెడ్డి,సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు....

## ర్యాలీలో పాల్గొన్న మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను గురువారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనంతరం హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలైన ర్యాలీని మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బాని ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ను కాపాడటంలో ఎప్పుడూ ముందు ఉంటుందని మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని ఆ మహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ, జిల్లా, మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు అరగొండ రాజ్‌కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, అజయ్, పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్, ఆకుల మనోజ్, గుర్రం అజయ్‌గౌడ్, ఉస్తెం వినయ్‌కుమార్, కొరుకంటి హరికిషన్, మ్యాదగోని నవీన్, మోటం రాజశేఖర్, మెరుగు అరుణ్‌కృష్ణ, మహమ్మద్ కాశిఫ్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దినేని గూడెం గ్రామం నందు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 26**: మధిర మండల సిద్దినేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు గ్రామపంచాయతీ నందు స్మార్ట్ నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ వేల్పుల వెంకటరావమ్మ మాజీ జడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం ఈ సందర్భంగా,సర్పంచ్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చూస్తానని నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు వారు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సైదల్లపురం సర్పంచ్ నెల్లూరు ధనలక్ష్మి , మాజీ సర్పంచ్ వేమిరెడ్డి పెద్ద నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల వెంకటేశ్వర్లు డీలర్ అప్పారావు పంచాయతీ సెక్రెటరీ జిపిఓ వార్డ్ నెంబర్లు గ్రామస్తులు లబ్ధిదారులు గ్రామ పెద్దలు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా వార్డు సభ్యురాలి కుమారుడి వివాహం

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్, డీసీసీ కన్వీనర్ కనకం విద్యాసాగర్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యురాలు కనకం పద్మ-కొమురయ్యల కుమారుడు మహేశ్వర్ వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను నూరేళ్లపాటు పచ్చగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో గ్రామ వార్డు మెంబర్లు అందరూ, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది అంతా పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్సీ కార్డు ఆచూకీ కోసం యజమాని విజ్ఞప్తి

**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** గోదావరిఖని బస్టాండ్ సమీపంలో టీఎస్ 22 ఎఫ్ 7076 రిజిస్ట్రేషన్ నంబర్ గల వాహనానికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) పోయింది. ఈ వాహనం జ్యోతి అనే పేరుతో 31 జూలై 2021న రిజిస్ట్రేషన్ అయింది. గోదావరిఖని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణిస్తున్న సమయంలో ఆర్సీ కార్డు పోయినట్లు వాహన యజమాని తెలిపారు. ఎంత వెతికినా ఆర్సీ కార్డు ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. ఎవరికైనా ఆర్సీ కార్డు కనిపిస్తే తనకు సమాచారం అందించాలని ఆయన కోరుతున్నారు. వాహనానికి చెందిన ఆర్సీ కార్డు ఎవరికైనా దొరికితే 9640224647 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వాహన యజమాని విజ్ఞప్తి చేశారు. ఆచూకీ తెలిపిన వారికి ఆసక్తికరమైన నజరాను అందజేయనున్నట్లు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 26:** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ





నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం
- రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్
- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు

**రామగిరి,ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డయాల లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓసిపి-వన్ , ఓసిపి-టు లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-వన్ ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -టు ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-వన్ ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను



అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## వన భోజనాలు.. మధురమైన జ్ఞాపకాలను మిగులుస్తుంది


**టీపీయూఎస్ ఆధ్వర్యంలో రామగిరి ఖిల్లా వనంలో వనభోజనాలు**

**సంఘ సభ్యులు ఉల్లాసంగా గడపడం, ఐక్యతను పెంపొందించడం పరస్పర సహకారం అందించుకోవడం అనే లక్ష్యంతో**




**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం ప్రభుత్వ సెలవు దినాన్ని పురస్కరించుకుని పెద్దపెల్లి జిల్లా సంఘ సభ్యులు ఉల్లాసంగా గడపడం, ఐక్యతను పెంపొందించడం, పరస్పర సహకారం అందించుకోవడం అనే లక్ష్యంతో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా వనంలో ఈ కార్యక్రమాన్ని ఉల్లాసంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా జట్లు జట్లుగా వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సంఘ నాయకులు ముందుగానే కంట్రిబ్యూషన్ వసూలు చేసుకుని, ఇష్టమైన వంటకాలను ప్రణాళిక ప్రకారం వండి, కుటుంబ విషయాలు, సంఘ కార్యకలాపాలపై విపులంగా చర్చించుకుంటూ రోజువారీ ఉద్యోగ ఒత్తిడిని మరిచి సంతోషంగా గడిపారు. రోజంతా గడిపిన మధుర క్షణాలను ఫోటోలు, వీడియోలుగా చిత్రీకరించి రాష్ట్ర కమిటీ, ఇతర జిల్లాల నాయకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ నాయకులు పరికిపండ్ల కోటేషం, కొలిపాక నగేష్, తాటిపాముల రమేష్, గౌడ ఆంజనేయులు, బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, చింతకింది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మధిర నియోజకవర్గం బోనకల్ మండలం చిరునోముల గ్రామవాసులు సాంబత్తిని నాగేంద్రం, కోటమ్మ దంపతుల కుమారుడు ఉపేందర్ - యోగిత జంట వివాహ శుభకార్యాలలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీపీ నాయక్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసయ్య శాస్త్రి వేణుగోపాల్ రాజేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డుపై స్టాళ్లు పెడితే కఠిన చర్యలు: హాలియా : ఎస్సై.సాయి ప్రశాంత్







**నల్లగొండ జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 26 హాలియా:** రాఖీ పండుగ సందర్భంగా హాలియా పట్టణంలోని ప్రధాన రహదారులపై రాఖీ స్టాళ్లు ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతి లేదని హాలియా పోలీసులు స్పష్టం చేశారు. రహదారులను ఆక్రమించి స్టాళ్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించడం పూర్తిగా నిషేధమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి స్టాళ్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాఖీ వ్యాపారులు ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో మాత్రమే స్టాళ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపారులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని హాలియా ఎస్సై బండి సాయి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు.

## పాశమైలారంలో ఘనంగా త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**సంగారెడ్డి జిల్లా (క్రైమ్ న్యూస్) పఠాన్ చేరు,** పాశమైలారం శ్రీశ్రీ శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రతిష్ఠాపన





కార్యక్రమాలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఉదయం 8 గంటల నుంచి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆగస్టు 27 ఉదయం 8 గంటల నుండి రెండో రోజు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆవాహిత దేవతా పూజలు, మండప పూజలు, వివిధ హోమ కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆగస్టు 28న శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మూడో రోజు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సుముహూర్తము ఉదయం 8 గంటల 13 నిమిషములకు శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని ప్రతిష్టాపనకు సంబంధించిన ప్రధాన పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## గల్ఫ్ సేవాసమితి పక్షాన మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం






**ధర్మపురి, ఆగష్టు 26, (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 15న దుబాయ్‌లో మృతి చెందిన ధర్మపురి నివాసి తొట్ల రవి కుటుంబానికి ధర్మపురి గల్ఫ్ సేవా సమితి సభ్యులు బుధవారం 1.30 లక్షల ఆర్థిక సహాయం అందించారు. శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో నివాసముంటున్న రవి కుటుంబ సభ్యులను సేవా సమితి సభ్యులు కలసి ఓదార్చి పరామర్శించారు. పిల్లల చదువులు పెళ్లిళ్లకు, అండగా ఉంటామని మృతుడి భార్య ఐలమ్మకు వారు మనో ధైర్యం కల్పించారు. సేవా సమితి పక్షాన 1. లక్ష రూపాయలు రవి కూతురు పేరిట డిపాజిట్ చేసిన బ్యాంకు ధ్రువీకరణ పత్రాన్ని అందించడంతోపాటు దశదిన కర్మలకు 30 వేలు నగదును వారందించారు. కాలనీ వార్డు కౌన్సిలర్ మూడుసుల ప్రశాంత్ ద్వారా రవి కుటుంబ సభ్యులకు ఫిక్స్ డ్ ట్రాన్ని అందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ధర్మపురి గల్ఫ్ సేవా సమితి సభ్యులు ఆకుల రాయనర్సు, గట్ల శ్రీనివాస్, రాపర్తి గణేష్, తోట సత్యం, గడ్డం వెంకటేష్ గౌడ్, కాశెట్టి సురేష్, మామిడి రాజన్న, మామిడి వెంకటేష్, కొడిమెల నరసయ్య, కోరుట్ల శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే ప్రవక్త మహమ్మద్ బోధనలు

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.. సీపీ**



**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 26 (ది క్రైస్ న్యూస్):** ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో మెలగాలని, శాంతి, ఐక్యతను కాపాడుతూ దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం, మానవతా విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు కోరారు.

# ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 26:** ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్థవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్, కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం (ఏ ఎస్ కే) ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను యు ఐ డి ఏ ఐ మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు. కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, యు ఐ డి ఏ ఐ హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

● నగరవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ● ప్రజల ఆశీస్సులతో కరీంనగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్న మేయర్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భారీ కేక్‌ను కట్ చేశారు.నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి.అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం, కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయం లో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని, అమ్మవారిని ప్రార్థించారు. మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ జన్మదినోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వివేకానంద చౌరస్తాలో ఘనంగా వేడుకలు తదుపరి బీజేపీ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తా వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చౌక్‌లో 39 కిలోల భారీ కేక్ నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 39 కిలోల భారీ కేక్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బస్టాండ్ చౌరస్తా వద్ద దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదం అందించారు. అలాగే కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో మేయర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకుంట శాంతినగర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల ప్రేమాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయి.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా నగరవ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు, సేవా కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు. "నాపై ప్రేమాభిమానాలు చూపుతూ ఆశీర్వదించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, నగర ప్రజలకు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలు చూపుతున్న ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచుతోంది. వారి ఆశీస్సులతో కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని మేయర్ పేర్కొన్నారు. నగరంలో మెరుగైన మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా నిర్వహించిన కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు మేయర్ కొలగాని శ్రీనివాస్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# జమ్మికుంట కేరళ పాఠశాలలో ఘనంగా 'ఓణం' వేడుకలు



**జమ్మికుంట ఆగస్టు 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంస్థానిక కేరళ పాఠశాలలో ఓణం పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేరళ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను పాఠశాలలో ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వేడుకల్లో భాగంగా పాఠశాల చైర్మన్ కే ఏస్ బెన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు వివిధ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడానికే ఇటువంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

కవితక్క రాఖీ భరోసా... కార్యక్రమంలో భాగంగా వేడుకలు

"ఆడబిడ్డగా అందరికీ అండగా ఉంటాం" - సిరవేన స్వప్న



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు సిరవేన స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంనికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్, మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలో విద్యార్థులకు, సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న మాట్లాడుతూ.. "ఆడబిడ్డగా ప్రతి అన్నదమ్ముడికి అండగా ఉంటాను. మీకు రక్షణగా నిలుస్తాను" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన లక్ష్యం ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడమేనని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వాడలో "అన్నా.. నీకు నేనున్నా" అనే ఆత్మీయత, రక్షణ భావనను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సిరావేన స్వప్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి సేవలు చేయడం హర్షనీయం

## రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు





**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి వద్ద సేవలు చేయడం హర్షనీయమని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సేవల చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమొంటోల్లను శీను బాబు చేతిల మీదుగా అందజేశారు. శాలువాతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఎస్సై కొట్టే ప్రసాద్,డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, గాజుల శ్రీనివాస్, బొజ్జ సతీష్, తిమ్మరాజు గిరిజ లావణ్య సంతోష్, తాళ్ల భాగ్యలక్ష్మి నారాయణ, అనవేన శ్యామల సదయ్య, మల్యాల మల్లేష్, కుందారపు శంకర్, కొంతం శ్రీనివాస్, కల్వల సంతు, మల్యాల మల్లేష్, దండే ప్రదీప్, కీర్తి నర్సింగ్, బొజ్జ చంద్రయ్య, మల్యాల శీను, మెరుగు దుర్గయ్య, మనీషా, దుర్గమ్మ, నిర్మల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్,అంబిరి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్,కిషన్ రెడ్డి,పిలిశేఖర్, ఇనగంటి రామారావు, ఇనగంటి చిన్నారావు, సయ్యద్ ఇక్బాల్, పంజా సాయిరాం గౌడ్,మల్యాల మహేష్ గౌడ్, లల్లు, బోనాల పవన్ బిల్లా కృష్ణ జంగిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్....!



**మానకొండూర్, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శంషాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘ భవనానికి స్లాబ్ పనులను స్థానిక సర్పంచ్ మెరుగు కళావతి బుధవారం టెంకాయ కొట్టి ప్రారంభించారు. నాయకులు మెరుగు సంపత్ పంచాయతీ రాజ్ ఏఈ.వెంకన్న, ఏపిఎం,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 26 :** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. జూన్, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరును సమీక్షించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ (డి సి సి) మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డి ఎల్ ఆర్ సి) సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ (కే సి సి) రుణాలు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రాధాన్యతా రంగాలు ఎంఎస్ఎంఈ, గృహనిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్పీఏ తగ్గించే దిశగా బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, మెప్మా పీడీ నళిని, డీపీఎం అంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ వెన్న శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం సుజిత్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్షకేతం ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి కలెక్టర్ ఆహ్వానం




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 26:** మధిరలో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు కానున్న హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ దివాకర్ కి ఘనంగా ఆహ్వానం పలికారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరపాటి సురేష్ చమార్ బుధవారం నాడు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఫౌండేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, విద్య, వైద్య, సామాజిక సేవా లక్ష్యాలను కలెక్టర్‌కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హర్షికేతన్ ఫౌండేషన్ సేవా ఆలోచనను అభినందిస్తూ, ఇలాంటి సేవా సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారని కూరపాటి సురేష్ చామారు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు, నిరుపేదలకు అండగా నిలవడం, సామాజిక చైతన్యమే లక్ష్యంగా హర్షికేతన్ ఫౌండేషన్ ను ప్రారంభిస్తున్నాం. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం మాకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డేటా నుంచి ప్రింట్ దాకా.. ఎక్కడ నిద్రపోయారు?

● ప్రజలే ప్రూఫ్ రీడర్లా? - స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులెందుకు? ● ప్రజాధనం వృథాకు బాధ్యులెవరు? - ముద్దాయిగా పౌరసరఫరాల శాఖ? ● డేటా నుంచి ప్రింటింగ్ వరకు ఎక్కడ తప్పు? ● రీ-ప్రింట్ ఖర్చు ఎవరిది? ● ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం..

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** "రాజుల సొమ్ము రాళ్లపాలు.. గానుగులది గంటెడే పాయే.. అత్త సొమ్ము అల్లుడి దానం.. పరాయి సొమ్ము అప్పనం.. ఇతరుల సొమ్ము ఇసుకల పోసినట్టు.. పరాయి సొమ్ము దుబారా.. తనది కానిది విలువ తక్కువ.." ఇలాంటి అనేక సామెతలు ఇప్పుడు ప్రజాపాలనలో ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను చెప్పకనే చెబుతున్నాయి. సుమారు ?18 కోట్ల ప్రజాధనంతో ముద్రించిన స్మార్ట్ రేషన్ కార్డుల్లో పలు జిల్లాల్లో తప్పులు వెలుగుచూస్తున్నాయి. పెద్దపల్లి, ఆసిఫాబాద్, సిద్దిపేట, వరంగల్, మెదక్ జిల్లాల్లో ఇప్పటికే వివిధ రకాల లోపాలు బయటపడ్డాయి. అయితే తప్పు ఏ స్థాయిలో జరిగిందో తేలాల్సి ఉంది. డేటా సేకరణలోనా? డేటా ఎంట్రీలోనా? వెరిఫికేషన్‌లోనా? సాఫ్ట్‌వేర్/డేటా మ్యాపింగ్‌లోనా? ప్రింటింగ్‌లోనా? లేక ప్రింటింగ్ తర్వాత తుది తనిఖీలోనా? ఏ దశలో తప్పు జరిగినా.. మొత్తం ప్రక్రియపై




పర్యవేక్షణ బాధ్యత పౌరసరఫరాల శాఖదే. కాబట్టి బాధ్యతను తేల్చాల్సిన బాధ్యత కూడా ఆ శాఖదే. ప్రింటింగ్‌కు పంపిన డేటాను ఎవరు వెరిఫై చేశారు? సాఫ్ట్‌వేర్, డేటా మ్యాపింగ్‌ను ఎవరు తనిఖీ చేశారు? ప్రింటింగ్‌కు ముందు నమూనా కార్డులను పరిశీలించారా? ముద్రించిన కార్డులను పంపిణీకి ముందు ఎవరు తనిఖీ చేశారు? ప్రజలే తప్పులు గుర్తించే వరకు అధికారులకు ఎందుకు కనిపించలేదు? ఇప్పటివరకు ఎన్ని కార్డుల్లో తప్పులు గుర్తించారు? రీ-ప్రింట్‌కు అయ్యే అదనపు ఖర్చు ఎవరు భరిస్తారు? పౌరసరఫరాల శాఖను నిలదీస్తున్న ప్రశ్నలు ఇవే. ప్రింటింగ్ సంస్థ తప్పు చేస్తే ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలి. అధికారుల పర్యవేక్షణ లోపమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. తప్పు ఎవరిదైనా కావచ్చు.. కానీ తప్పు ఎక్కడ జరిగిందో తేల్చి, ప్రజాధనం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖదే. "స్మార్ట్ కార్డుల్లో తప్పులు రావడం ఒక సమస్య అయితే.. ఆ తప్పులకు బాధ్యులను తేల్చకపోవడం అంతకంటే పెద్ద సమస్య కాదా?" అంటున్నారు లబ్ధిదారులు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం





**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 26 :** ప్రాణాపాయంలో ఉన్న తలసేమియా చిన్నారులకు రక్తదానం ద్వారా పునర్జన్మ అందించడమే నిజమైన మానవత్వమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఉద్ఘాటించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని (మిలాద్-ఉన్-నబీ) పురస్కరించుకుని బుధవారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా బాధితుల ఉచిత రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈ పవిత్రమైన పర్వదినాన ఇలాంటి ఉన్నతమైన సేవా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని,ఆత్మీయ తృప్తిని ఇచ్చిందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి ప్రేమ, దయ,కరుణ,సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని,ఆయన దివ్య సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. హజ్రత్ మహమ్మద్ జీవితం నుండి అందరూ స్ఫూర్తి పొందుతూ, పరస్పర సామరస్యంతో జీవిస్తూ దేశ పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రవక్త బోధించిన మానవతా విలువలను ఆచరణలో చూపిస్తూ, ఈ మిలాద్-ఉన్-నబీ పర్వదినాన ఐక్య సంఘం నాయకులు ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న చిన్నపిల్లల ప్రాణాలను కాపాడాలనే ఉన్నతమైన లక్ష్యంతో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్‌లు ముందుకొచ్చి ఈ శిబిరాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రాణాపాయంలో ఉన్న పిల్లల కోసం ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ముజాహిద్,హుస్సేన్‌లు కేవలం ఈ రక్తదాన శిబిరానికే పరిమితం కాకుండా,సమాజంలో ఎక్కడ ఆపద ఉన్నా అండగా నిలుస్తూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిరంతరం కొనసాగించటం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పరిధిలోని ముష్టికుంట,ఎర్రుపాలెం, దెందుకూరులతో పాటు పలు ప్రాంతాల్లో మసీదుల నిర్మాణాలు చేపడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను,శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని చైర్‌పర్సన్ గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా,మానవత్వమే పరమావధిగా వీరు అందిస్తున్న ఆదర్శవంతమైన సేవలకు తమ పరిపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పవిత్ర పర్వదినం అందరి జీవితాల్లో శాంతి, సంతోషం,సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షిస్తూ, నాయకులకు,రక్తదానంలో పాల్గొన్న దాతలందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిజిటల్ అడ్వర్టైజింగ్ హబ్‌లుగా మీ సేవా సెంటర్స్

● మీసేవ కేంద్రాలలో భారీ మార్పు.. కొత్త డిజిటల్ సేవలు.. ● రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు




**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణలోని ప్రతి 'మీ సేవ' కేంద్రాన్ని డిజిటల్ మార్కెటింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు వెల్లడించారు. స్థానిక వ్యాపారులకు డిజిటల్ ప్రచార అవకాశాలను చేరువ చేయడమే లక్ష్యంగా మీ సేవ--మెటా సంయుక్త కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో ఈరోజు 'మీ సేవ' డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 140 మందికి పైగా 'మీ సేవ' విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్లు (వీఎల్ఈలు) హాజరయ్యారు. వీరికి 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొత్త సాంకేతికతను స్వీకరించడంలో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమర్థవంతమైన పౌర సేవలను అందించడంలో రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా 'మీ సేవ' కేంద్రాలు ఉన్నాయని మంత్రి వివరించారు. వీటి ద్వారా స్వీట్ షాపుల నుంచి టెక్స్ టైల్ స్టోర్స్, నైపుణ్య వృత్తిదారులు, ఇతర చిన్న వ్యాపారులకు డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను చేరువ చేయవచ్చని వెల్లడించారు. 'మీ సేవ' కేంద్రాలు పౌర సేవలకే పరిమితం కాకుండా ప్రజలకు డిజిటల్ అవగాహన కల్పించి, ఆదాయ అవకాశాలను పెంచే వేదికలుగా మారాలని మంత్రి తెలిపారు. కొత్త ఆలోచనలు, సేవలు, వ్యాపార అవకాశాలను తెలంగాణ ఎప్పుడూ స్వాగతిస్తుందని వెల్లడించారు. ప్రజల ఆదాయం, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇవి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొలుత హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ/క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. సుమారు 120 మంది మీ సేవా వీఎల్ఈలకు డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా ప్రకటనలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ), ఐటీ అండ్ సీ శాఖ, మెటా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీంతో 'మీ సేవ' డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమంలో రెండు సంస్థల భాగస్వామ్యం అధికారికంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో 'మీ సేవ' కమిషనర్, ఈఎస్‌డీ అధికారి టి.రవికిరణ్, ఐఎఫ్ఎస్, మెటా మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీ హెడ్ అరుణ్ శ్రీనివాస్, స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్ హెడ్ దివ్య ఖేమాని వధేరా, మీడియా, ట్రావెల్ అండ్ సర్వీసెస్ ఎకోసిస్టమ్ వర్టికల్ హెడ్ రిషాద్ చిందమడ తదితరులు పాల్గొన్నారు.


## ఇల్లెందులపాడులో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 26:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడులో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ సామినేని సుజాత ,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ?ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతీ పథకం నేరుగా లబ్ధిదారునికి అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు వాటర్‌ప్రూఫ్‌తో పాటు క్యూఆర్ కోడ్,అధునాతన భద్రతా ఫీచర్లతో ఉంటాయని. దీనివల్ల రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ?ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి,గృహజ్యోతి, చేయూత పింఛన్లు వంటి పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ? ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు,కోట డేవిడ్, టిడిపి నాయకులు చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చేకూరి లీలా ప్రసాద్, జిపిఓ రంజిత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆర్ పి చంటి, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, మహిళలు,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం



**గన్నేరువరం, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కోలమద్ది సత్తీష్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. సత్తీష్ మృతితో దిగ్భ్రాంతికి లోనైన తనతో పదవ తరగతి చదివిన బాల్యమిత్రులు 60 మంది కలిసి 50 వేల రూపాయలను పోగుచేసి ఆ నగదును సతీష్ కూతురు పేరుపై సుకన్య సమృద్ధి ఖాతాలో ఫిక్సుడ్ డిపాజిట్ చేసి స్నేహానికి ఆదర్శంగా నిలిచారు.

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

### కవితక్క రాఖీ భరోసా... కార్యక్రమంలో భాగంగా వేడుకలు

### "ఆడబిడ్డగా అందరికీ అండగా ఉంటాం" - సిరవేన స్వప్న



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు సిరవేన స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంనికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్, మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలో విద్యార్థులకు, సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘంరాష్ట్రమహిళ అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న మాట్లాడుతూ.. "ఆడబిడ్డగా ప్రతి అన్నదమ్ముడికి అండగా ఉంటాను. మీకు రక్షణగా నిలుస్తాను" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణరక్షణసేనలక్ష్యంప్రజలకుభరోసా,రక్షణ కల్పించడమేనని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వాడలో "అన్నా.. నీకు నేనున్నా" అనే ఆత్మీయత, రక్షణ భావనను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగానిర్వహించాలనిసిరావేనస్వప్నపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు....




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త (సల్లేవా సల్లం) పుట్టినరోజు వేడుకలను పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గత రెండు రోజులుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్లో మర్కాజ్ మిలాత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి జామా మసీదు నుండి జండా చౌరస్తా, కమాన్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచశాంతికి ఉపయోగపడ్డాయని, నేటి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా, మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడచి, కన్న తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కాజ్ మిలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, అధిక సంఖ్యలో యువకులు, చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి పగిడిపల్లి గీతిక పుట్టినరోజు వేడుకలు..

### విద్యార్థులకు తేనేటి విందును ఏర్పాటు చేసిన సర్పంచ్



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 26 :** గ్రామీణ ప్రాంతాల్లో ఆడంబరాలకు పోకుండా పాఠశాల పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆదర్శవంతమని,ఇలాంటి ఆప్యాయతా విందులు విద్యార్థుల్లో సామాజిక స్పృహను, పంచుకునే తత్వాన్ని పెంచుతాయని దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు నాలుగో తరగతి చదువుతున్న పగిడిపల్లి గీతిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పాప జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమె తండ్రి ప్రసాద్ పాఠశాల ప్రాంగణంలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల సమక్షంలో చిన్నారి గీతికతో కేక్ కట్ చేయించి పిల్లలందరికీ పంచిపెట్టారు. అనంతరం బడి పిల్లలకు,ఉపాధ్యాయులకు ప్రసాద్ స్వయంగా ఆప్యాయతా విందును వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ,విద్యార్థుల మధ్య వేడుకలు నిర్వహించి వారికి విందు అందించిన గీతిక తండ్రి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తాయని,చిన్నారి గీతిక భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారి గీతికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం



**రామగిరి,ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిత్రసత్యం, అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ భూములపై సమగ్ర విచారణ జరిపించాలి

**● ప్రజల భూములను నిషేధిస్తే.. ప్రజలే నిషేధిస్తారు ● సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: హరీశ్‌రావు ● 22-ఏ బాధితులకు అండగా ఉంటాం: కేపీ వివేకానంద్...**

**కుత్బుల్లాపూర్, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 25:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అకారణంగా 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షతన 22-ఏ బాధితుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 22-ఏ సమస్య కేవలం రిజిస్ట్రేషన్‌కు సంబంధించినది కాదని, వేలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన అంశమని అన్నారు. చట్టబద్ధమైన పత్రాలు, పట్టాలు ఉన్నప్పటికీ భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో వాటిని విక్రయించలేక, రిజిస్ట్రేషన్ చేయించుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక భూ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "22-ఏ అంటే కేవలం ఒక నంబర్ కాదు.. కుటుంబ భవిష్యత్తుపై పడే తాళం" అని వ్యాఖ్యానించారు. 2023 డిసెంబరు నుంచి 22-ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన సర్వే నంబర్ల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తప్పు జరగలేదని ప్రభుత్వం చెబుతున్నట్లయితే సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. "మీ తప్పు లేకపోతే పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. 22-ఏ బాధితుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. సెప్టెంబరు 7లోగా లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజల భూములపై కన్నేస్తే సహించేది లేదని







స్పష్టం చేశారు. 22-ఏ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూరారం మెయిన్‌రోడ్డుపై డ్రైనేజీ నీరు.. వాహనదారులకు నరకయాతన...

**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) సూరారం, ఆగస్టు 26:** సూరారం మెయిన్‌రోడ్డులోని బస్‌స్టాప్ వద్ద డ్రైనేజీ నీరు రోడ్డుపైకి పొంగిపొర్లుతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచిపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు కూడా సమస్యను నియంత్రించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. సూరారం మెయిన్‌రోడ్డులో గత ఆరు నెలలుగా పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పక్కనే ఉన్న పాత డ్రైనేజీ లైన్ దెబ్బతినడంతోనే ఈ సమస్య ఏర్పడిందని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆరోపించారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో నర్సాపూర్--బాలానగర్ మార్గంలో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు నెలల తరబడి ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. రోడ్డుపై మురుగునీరు నిలవడంతో వాహనాల నిర్వహణపై ప్రభావం పడటంతో పాటు, వాహనాలు వెళ్లే సమయంలో చిమ్ముతున్న బురదతో పాదచారుల దుస్తులు సైతం మురికవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా బస్‌స్టాప్ ఎదురుగా ఆర్కే ట్రాన్స్‌పోర్ట్ సమీపంలో డ్రైనేజీపై మూత లేకపోవడం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం అక్కడ సిమెంట్ మూతలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఈ రహదారిపై వందల టన్నుల



బరువున్న భారీ, అతి భారీ వాహనాలు రాకపోకలు సాగించే నేపథ్యంలో వాటి బదులు బలమైన ఇనుప నిర్మాణంతో కూడిన స్టీల్ మూతలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారులు, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోల రవీందర్ ముదిరాజ్ కోరారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# గుడిసెలు లేని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

**● లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో బుధవారం రూ.15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, గుడిసెలు లేని తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కుర్మపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ కుర్మపల్లి గ్రామానికి రూ. 50 లక్షల పైగానే నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు అలాగే గంగిరెద్దుల కులస్తులకు 24 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ప్రొసీడింగ్ పత్రాలు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు.ఇప్పటికే మొదటి విడతలో ఇళ్లను మంజూరు చేయగా, గుడిసే లేని తెలంగాణ కార్యక్రమంలో భాగంగా కుర్మపల్లిలో మరో 24 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. పేద కుటుంబాలకు ఇల్లు అనేది కేవలం నిర్మాణం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తికావడంతో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రస్తుతం పెద్దపల్లి ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటం రైతులకు ఎంతో మేలు చేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీసిన పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో కుర్మపల్లి గ్రామానికి వచ్చినప్పుడు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే గింజ కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఎలాంటి గింజ కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సింగిల్ విండో ఛైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కుత్బుల్లాపూర్ ,(ది క్రైమ్ న్యూస్) కొంపల్లి, ఆగస్టు 25:** సుచిత్ర రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కొంపల్లి సినీ ప్లానెట్ ఎదురుగా ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై గాయాలతో పడి ఉన్నట్లు డయల్-100కు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేలోగా 108 సిబ్బంది అతడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 50--55 ఏళ్లు ఉంటుందని, పేరు, ఇతర వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు, మృతుడిని గుర్తించిన వారు లేదా ప్రమాదానికి కారణమైన వాహనం గురించి సమాచారం తెలిసిన వారు పేట్ బషీరాబాద్ పోలీసులను సంప్రదించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 1184/2026, బీఎన్ఎస్ 106(1) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. సమాచారం కోసం: 8712568203, 8712510774.



## కీసర టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల అసంతృప్తి

**మేడ్చల్, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):** కీసర టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అందుబాటుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్లినా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్నారు. సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు పలుమార్లు కార్యాలయానికి వెళ్లినా అధికారులను కలుసుకోలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు వస్తున్న సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అందుబాటులో లేకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ఫిర్యాదుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## మైసమ్మ తల్లి ఆశీస్సులే మనకు అండ

**-మైసమ్మ ఆలయంలో ఘనంగా 10వ వార్షికోత్సవ వేడుకలు**

**- హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ దంపతులు, సర్పంచ్ చిందం మహేష్**



**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీ టౌన్‌లో రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన మైసమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్--సునీత దంపతులు, పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్‌కు శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు డప్పుల వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. తొట్ల తిరుపతి యాదవ్--సునీత దంపతులు, సర్పంచ్ చిందం మహేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజకుమార్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల శ్రీకాంత్.కాంగ్రెస్ నాయకులు, సదానందం, సది శ్రీను,చక్రి,శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న, అల్వాల తిరుపతి, బనుక అంజయ్య, బత్తిని ఐలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులకు ఘన సన్మానం



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్ట్ 26:** మధిర మండలంలో మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులను మధిర మత్స్య సహకార సంఘ అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు బుధవారం నాడు,మంగమ్మ దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అనంతరం మధిర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి తమకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాలని సంఘంలో ఉన్న ప్రతి ఒక్క మహిళకు న్యాయం చేకూర్చే విధంగా అధ్యక్ష కార్యదర్శులు పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక మహిళా సంఘం నూతన కమిటీ సభ్యులు మరియు మధిర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు



**రామగిరి,ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నల్లాల పెళ్లిరోజు వేడుకలు



**రామగిరి,ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మంచిర్యాల మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిలా పెళ్లిరోజు ఘనంగా నిర్వహించారు. పెళ్లిరోజు సందర్భంగా అలనాటి 1979- 80 లో తోటి విద్యార్థుల మధ్య పెళ్లి రోజు సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు ఘన సన్మానం చేసి పూలదండలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మిత్రులతో కలిసి సహకాంక్ష భోజనాలు చేశారు. మందమర్రి లోని ఫామ్ హౌస్ లో పెళ్లి వేడుకలు నిర్వహించారు. తమ అలనాటి విద్యార్థులు హైదరాబాద్ గోదావరిఖని రామగుండం కమాన్ పూర్ తదితర ప్రాంతాల నుండి వచ్చి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో ఆనంద్, కౌశిక హరి, మాధవి, పద్మ, సురేఖ,సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, జక్కం సత్యనారాయణ, గీత భారతి, శ్యాములు, నర్సింగ్, రాజేశం, ఎస్ ఎస్ స్వామి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి...

## ఖబర్దార్: ముస్కు ఉపేందర్ రెడ్డి

**గన్నేరువరం, ఆగస్టు26(ది క్రైమ్ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై ప్రతిపక్షాలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గత ఎమ్మెల్యే హయాంలో నిధులు మంజూరై శంకుస్థాపన చేసి నిలిచిపోయిన నిర్మాణాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ప్రారంభిస్తున్నాడన్నారు. గన్నేరువరం మండలంలోని రోడ్లకు గతంలో మంజూరైన నిధులను పూర్తిగా నిర్మాణానికి వాడితే రోడ్లు ఎప్పుడో పూర్తయ్యేవని, కాంట్రాక్టర్ కు పైసలు బకాయిలువెట్టి నిధులను మాయం చేసిందెవరో వాస్తవాలను గుర్తు చేసుకోవాలంటూ ప్రతిపక్ష నాయకులకు హితవు పలికారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు నమ్మవద్దని ప్రజలకు సూచిస్తూ, ఆలస్యమైనా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి పేదలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్యే పరువు, ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని ప్రతిపక్షాలను ఉపేందర్ రెడ్డి ప్రకటన ద్వారా హెచ్చరించారు.



## ఆదివరాహ స్వామి దర్శనం చాలా పుణ్యప్రదం, అదృష్టకరమైన విషయం

**భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు దంపతులు**



**రామగిరి, ఆగస్టు 26(ది క్రైమ్ న్యూస్):-** కమాన్‌పూర్ మండలంలోని ఆదివరహ స్వామి ఆలయాన్ని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ కోట రాజబాపు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారహ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, ఆరేళ్ల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

# టాప్ లేపిన మిచెల్ స్టార్క్, రిషభ్ పంత్!

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ దుమ్మురేపాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను వెనక్కినెట్టి మిచెల్ స్టార్క్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మిచెల్ స్టార్క్ 872 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. జస్‌ప్రీత్ బుమ్రా(862), మ్యాట్ హెన్రీ(861) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్(807) ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని నాలుగో స్థానంలో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగాడు. రెండో టెస్ట్‌లో 10 వికెట్లు పడగొట్టిన స్టార్క్.. రెండు స్థానాలు ఎగబాకి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మిచెల్ స్టార్క్ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఫస్ట్ బాల్‌కే మిచెల్ స్టార్క్ వికెట్ పడగొట్టాడు. బ్యాటింగ్ విభాగంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ తమ ర్యాంకులను మెరుగుపర్చుకున్నారు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ త్రుటిలో శతకాన్ని చేజార్చుకున్న సంగతి తెలిసిందే. ఈ




ప్రదర్శనతో రిషభ్ పంత్(711) ఆరు స్థానాలు ఎగబాకి టాప్-10లోకి వచ్చి 8వ ర్యాంకు అందుకోగా.. కేఎల్ రాహుల్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకొని 30వ స్థానంలో నిలిచాడు. మరోవైపు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిన శుభ్‌మన్ గిల్(711)8వ స్థానానికి పడిపోయాడు. రెండు టెస్ట్‌ల్లో విఫలమైన యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్(874), జో రూట్(850), స్టీవ్ స్మిత్(840), ట్రావిస్ హెడ్(811), టెంబా బవుమా(775) టాప్-5 ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. బెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా(428)తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. శ్రీలంకతో తొలి టెస్ట్‌లో జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# జైస్వాల్, వైభవ్‌లకు కఠిన శిక్ష పడాల్సిందే..

## ఐసీసీ, బీసీసీఐలపై మాజీ క్రికెటర్ మండిపాటు

శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియా యంగ్ ప్లేయర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ గ్రౌండ్‌లో ప్రదర్శిస్తున్న ఆవేశపూరిత ప్రవర్తన పై తీవ్రంగా చర్చ నడుస్తోంది. లంక క్రికెటర్లతో మైదానంలో శారీరక ఘర్షణకు దిగిన ఈ ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే వారి భవిష్యత్తుకే ముప్పు వాటిల్లుతుందని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ఐసీసీ, బీసీసీఐలను డిమాండ్ చేశారు. టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియా వేదికగా ఐసీసీ, బీసీసీఐలకు ఒక ఆందోళనకరమైన విజ్ఞప్తి చేశారు. మైదానంలో ఆటగాళ్లు శారీరక ఘర్షణలకు దిగినప్పుడు ఐసీసీ ఇచ్చే స్వల్ప శిక్షలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఇటువంటి ప్రవర్తనను చిన్న జరిమానాలు లేదా డీమెరిట్ పాయింట్లతో వదిలేస్తే, ఆటగాళ్లు దాన్ని ఒక అలవాటుగా మార్చుకునే ప్రమాదం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆట క్రమశిక్షణను కాపాడటంలో బోర్డులు విఫలమైతే అది క్రికెట్ ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక జట్ల మధ్య కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజున ఈ వివాదం చోటుచేసుకుంది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌ను లంక వేగవంతమైన బౌలర్ అసిత ఫెర్నాండో ఔట్ చేసిన తర్వాత అనుచిత పదజాలంతో సెండ్ ఆఫ్ ఇచ్చాడు. దీన్ని తట్టుకోలేకపోయిన జైస్వాల్ తిరిగి వెళ్లకుండా వెనక్కి వచ్చి ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరి హెల్మెట్లు, తలలు పరస్పరం ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపిన ఐసీసీ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ ఒక డీమెరిట్ పాయింట్‌తో సరిపెట్టింది. ఇంతటి శారీరక ఘర్షణకు ఈ శిక్ష చాలా స్వల్పమని మంజ్రేకర్ స్పష్టం చేశారు. కొద్దిరోజుల క్రితం ఇండియా ఏ జట్టు తరఫున లంకలో పర్యటించిన యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ కూడా ఇలాంటి వివాదంలోనే చిక్కుకున్నాడు. యూత్ వన్డే సిరీస్ మ్యాచ్ సందర్భంగా శ్రీలంక ఆటగాడు విషేన్ హలంబగేతో వైభవ్ సూర్యవంశీ భౌతిక ఘర్షణకు, తోపులాటకు దిగాడు. ఈ సీరియస్ ఘటనపై ఐసీసీ లేదా బీసీసీఐ ఎలాంటి కఠినమైన శిక్ష విధించకపోవడంపై క్రీడా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. సోషల్ మీడియా పోస్ట్‌లో సంజయ్ మంజ్రేకర్ చేతులెత్తి నమస్కరిస్తూ ఒక ముఖ్యాంశాన్ని లేవనెత్తారు. "ప్రియమైన ఐసీసీ, బీసీసీఐ.. ఇండియా ఏ పర్యటనలో వైభవ్, ఇప్పుడు జైస్వాల్ ప్రవర్తనను మీరు ఇలాగే ఉపేక్షిస్తే, వారికి తప్పుడు ప్రవర్తనను ప్రోత్సహించినట్లే అవుతుంది. ఇది క్రీడకు మాత్రమే కాకుండా, వారి సొంత కెరీర్ భవిష్యత్తుకు కూడా అస్సలు మంచిది కాదు" అని హెచ్చరించారు. మైదానంలో నైతికతను కాపాడటానికి కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.




# గెలుపు ముంగిట భారత్!

## సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండీస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండీస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండీస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.




## 44 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన సోనాల్ దినుషా

శ్రీలంక యువ బ్యాటర్ సోనాల్ దినుషా భారత జట్టుపై అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించాడు. కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో 103 పరుగులతో సెంచరీ బాది, టీమిండియాపై తన తొలి రెండు టెస్టుల్లోనూ సెంచరీలు సాధించిన రెండో శ్రీలంక ఆటగాడిగా 44 ఏళ్ల నాటి రికార్డును సమం చేశాడు. టీమిండియా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ సోనాల్ దినుషా టెస్టు క్రికెట్‌లో సరికొత్త చరిత్ర లిఖించాడు. తన కెరీర్‌లో భారత్‌పై ఆడిన తొలి రెండు టెస్టుల్లోనూ శతకాలు సాధించిన అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతకుముందు 1982లో శ్రీలంక దిగ్గజ ఆటగాడు దులీప్ మెండిస్ మాత్రమే ఈ సాధన చేశాడు. సుదీర్ఘమైన 44 సంవత్సరాల విరామం తర్వాత ఆ ఘనతను సాధించిన రెండో లంక ఆటగాడిగా దినుషా రికార్డులకెక్కాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో భారత్‌పై తమ తొలి రెండు టెస్టుల్లో సెంచరీలు చేసిన ఎనిమిదో బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ సిరీస్‌లో దినుషా బ్యాటింగ్ శైలి భారత బౌలర్లకు పెద్ద సవాలుగా మారింది. గాలే వేదికగా జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 100 పరుగులు చేసిన ఆయన, తర్వాతి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఇప్పుడు కొలంబో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులతో మరో శతకాన్ని నమోదు చేశాడు. ఇప్పటివరకు ఆడిన మూడు ఇన్నింగ్స్‌ల్లో 95.67 అద్భుతమైన సగటుతో ఏకంగా 287 పరుగులు సాధించి తన సత్తా చాటాడు. టీమిండియాపై వరుస టెస్టుల్లో సెంచరీలు బాదిన ఏడో శ్రీలంక బ్యాటర్‌గా సోనాల్ దినుషా నిలిచాడు. గతంలో అరవింద డిసిల్వా, కుమార్ సంగక్కర లాంటి దిగ్గజాలు వరుసగా మూడు టెస్టుల్లో భారత్‌పై సెంచరీలు సాధించగా, సనత్ జయసూర్య, మహేళ జయవర్ధనే, తరంగ పరణవితాన, ఎంజెలో మాథ్యూస్ రెండు టెస్టుల్లో ఈ ఘనత సాధించారు. ఇప్పుడు వారందరి సరసన దినుషా స గర్వంగా చేరిపోయాడు. ప్రస్తుత 2026 సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో దినుషా అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఏడాది ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో 77 సగటుతో 462 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సంవత్సరంలో 350 కంటే ఎక్కువ పరుగులు చేసిన అంతర్జాతీయ బ్యాటర్లలో అత్యుత్తమ సగటు కలిగిన ఆటగాడిగా దినుషా నిలవడం ఆయన నిలకడైన ప్రతిభకు నిదర్శనం.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చెమటోడుస్తున్న ప్లేయర్లు

టీమిండియా అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయాలు, రిహాబిలిటేషన్ కారణంగా జట్టుకు దూరంగా ఉన్న టీమిండియా పరిమిత ఓవర్ల స్టార్ ఆటగాళ్లు తిరిగి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు కఠోరంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం, భారత్, శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. మరోవైపు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేయర్లు వర్కౌట్లు చేస్తూ రీ-ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. బెంగళూరులోని వర్కౌట్స్, ట్రైనింగ్ సెషన్లకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టగా.. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన గాయం నుంచి వేగంగా కోలుకుంటూ పునరావాస శిక్షణ పొందుతున్నాడు. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, యంగ్ పేసర్ హర్షిత్ రాణా, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, ఆల్‌రౌండర్ శివమ్ దూబే, స్పిన్నర్ రవి బిష్ణోయ్, సూర్యాంశ్ షెడ్గేలు ఒకే చోట తీవ్రంగా సాధన చేస్తున్నారు. ఈ ప్లేయర్ల ఫోకస్ అంతా రాబోయే ద్విపాక్షిక సిరీస్‌లపైనే ఉంది. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న 3 మ్యాచ్ ల టీ20 అంతర్జాతీయ సిరీస్ సమయానికి ఈ వైట్-బాల్ స్టార్లు పూర్తి ఫిట్నెస్ సాధించాలని చూస్తున్నారు. ఆ తర్వాత అక్టోబర్ లో వెస్టిండీస్ జట్టుతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు ఈ కీలక ఆటగాళ్లందరూ భారత జట్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఆటగాళ్లకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇవ్వడం, గాయాల నిర్వహణపై కొన్ని ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

## సెప్టెంబర్ 18న టీమ్ఇండియా మహిళలు మొదటి మ్యాచ్

2026 ఆసియా గేమ్స్? నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్? విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్?లన్నింటినీ జపాన్?లోని కొరోగి అథ్లెటిక్ పార్క్?లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్?లాండ్? జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్?లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్?లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్?లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్?తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్?ను 'గ్రూప్ -సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ డీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో




విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్?లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# విశ్వేజి



## తప్పు చేయకండి.. ఎండలో అవి అవసరాలు కాదు.. అనర్థాలు!

ఎండాకాలం వచ్చిందంటే చర్మానికీ, శరీరానికీ అవసరాలు మారతాయి. దానికి తగ్గట్టు కొన్ని విషయాల్లో మనమూ మారతాం. అక్కడే తప్పు చేసే అవకాశం ఉంది. ఇవి అవసరాలు కాదు,అనర్థాలు అంటున్నారు చర్మ, ఆరోగ్య నిపుణులు. ఇంట్లో అక్కర్లేదు.. సన్‌స్క్రీన్ బయటికెళ్లేప్పుడు మాత్రమే రాసుకోవాలి. ఇంట్లో ఉన్నా, కారులో వెళ్తున్నా అక్కర్లేదు అనుకోవడం అపోహ మాత్రమే. మనం ఎక్కడ ఉన్నా మన చుట్టూ ఉండే వెలుతురులో చర్మానికి హాని చేసే అతినీల లోహిత కిరణాలు ఉంటాయి. కాబట్టి తప్పకుండా ఈ సమయంలో సన్‌స్క్రీన్ వాడాలి. కడుగుతూనే ఉండాలి... ఎండాకాలం వచ్చిందంటే అదేదో యాడ్‌లో 'కడుగు బాబు కడుగు' అన్నట్టు మొహాన్ని మాటి మాటికీ నీళ్లతో కడుగుతుంటారు. ఇది ఎండవేళ చర్మానికి హాయిని కలిగించి, తేమగా ఉంచుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఇలా మాటిమాటికీ నీటితో చర్మాన్ని కడగడం వల్ల 'ట్రాన్స్ ఎపిడెర్మల్ వాటర్ లాస్ (టీఈడబ్ల్యూఎల్)' అని పిలిచే ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో చర్మం తేమను కోల్పోయి పొడిబారుతుంది. అదైతే చాలు.. వేసవిలో ఏ వీధి మూలన చూసినా మజ్జిగ, పుదీనా రసం కుండలు, జీరా నీళ్లు, నిమ్మరసాలు దొరుకుతుంటాయి. ఎండవేళ చలువ చేస్తాయన్న ఉద్దేశంతో వాటిని స్వేచ్ఛగా తాగుతుంటారు. కానీ, ఇలా బయట దొరికేవి తాగేప్పుడు అక్కడ ఎంత పరిశుభ్రత పాటిస్తున్నారు, ఎలాంటి నీళ్లు వాడుతున్నారులాంటివి గమనించాలి. లేకపోతే పొట్టకు లేనిపోని తంటా తెచ్చినట్టే. అన్నీ తాగొచ్చు.. ఎండవేళ శరీరంలో నీటి స్థాయుల్ని నిలిపి ఉంచేందుకు ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. కాబట్టి మంచీ చెడులతో సంబంధం లేకుండా ఏమైనా తాగొచ్చు అనుకోవడం పొరపాటు. కేవలం మజ్జిగ, కొబ్బరినీళ్లలాంటి సంప్రదాయ ఆరోగ్యకర పానీయాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. మిల్క్‌షేక్‌లు, శీతల పానీయాల్లాంటి హై క్యాలరీ డ్రింకులను ఏ కాలంలో అయినా పక్కన పెట్టేయాల్సిందే.

## ఎదుర్కోడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి



'కోరుకున్న రంగంలో రాణించాలంటే మనలో ఒక తపన ఉండాలి. ఒక తపస్సులా ఆ రంగాన్ని స్వీకరించాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి' అంటారు. ఐదు పదుల వయసు దాటిన విపుల్ వర్షిణే. లక్నోవాసి అయిన విపుల్ వర్షిణే ముప్పైఏళ్లుగా ఆర్కిటెక్చర్ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, గుర్తింపు పొందారు. ఒక్కరూ తన మాట వినడం లేదు అనే నిరాశ నుంచి రెండు విమానాశ్రయాల రూపకల్పన చేసేంత స్థాయికి ఎదిగారు. విపుల్ వర్షిణే తనను తాను శక్తిగా మలుచుకున్న విధానం నేటి మహిళలకు స్ఫూర్తిని కలిగిస్తుంది. 'నా పేరు విపుల్ అనే ఉండటంతో మగ ఆర్కిటెక్ట్ అనుకుని, సంప్రదించేవారు. నేను మహిళను అని తెలిసి వర్క్ ఇవ్వడానికి వెనకడుగు వేసేవారు. ఇప్పుడు ఈ పరిస్థితుల్లో కొంతమార్పు చూస్తున్నాను కానీ, 30 ఏళ్ల క్రితం నేను ఆర్కిటెక్ట్ అని చెబితే చాలామంది ఆశ్చర్యపోయేవారు. ఇప్పుడు నేను రెండు విమానాశ్రయాలను డిజైన్ చేసే స్థాయికి ఎదిగాక ఈ రంగంలో అమ్మాయిలూ రాణించగలరు అనే స్పష్టత వచ్చింది. ఈ విషయాన్ని నిరూపించడానికి నేను చేసిన ప్రయత్నం ఆషామాషీ కాదు. సృజనతో అడుగు... పుట్టి, పెరిగింది లక్నోలో. స్కూల్ ఏజ్ నుంచి పెయిం టింగ్స్ వేయడం, కార్టూన్స్ గీయడం వంటివి చూసి వాటిని పత్రికలకు పంపించే వారు నాన్న. మొదట నేను మెడిసిన్ చదవాలని కోరుకున్న మా నాన్న నాలోని సృజనాత్మకత చూసి ఆర్కిటెక్ట్ ఇంజినీరింగ్ చేయమని సలహా ఇచ్చారు. ఎందుకంటే ఆర్కిటెక్చర్ సైన్స్, సృజనాత్మకతల సమ్మేళనంగా ఉంటుంది. మా నాన్న మనసులో నేను గవర్నమెంట్ ఉద్యోగం చేయాలని, అది నాకు సురక్షితమైనదని భావించేవారు. నేను ఎంచుకున్న రంగం చాలా శ్రమతో కూడుకున్నదని ఆయనకు తెలియదు. అప్పట్లో కంప్యూటర్లు లేవు కాబట్టి రాత్రంతా డ్రాయింగ్ బోర్డ్ పైనే పని చేయాల్సి వచ్చేది. ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు.. "నేను ఆర్కిటెక్చరల్ ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు మా క్లాస్‌లో ముగ్గురం మాత్రమే అమ్మాయిలం. ఈ వృత్తిలో అబ్బాయిలదే అధిపత్యమని అప్పుడు అర్థమైంది. కాలేజీలో చదివే సమయంలోనే పెళ్లి అయ్యింది. మావారు సివిల్ ఇంజనీర్ కాబట్టి పెళ్లయ్యాక ఆయనతోనే కెరీర్‌ప్రారంభించాను. భవనాలు కట్టే లొకేషన్‌కు వెళ్లేటప్పుడు నాతో మాట్లాడేందుకు కూలీలు తడబడేవారు. మేస్త్రీలు నా మాటలను అస్సలు పట్టించుకునేవారు కాదు. ఒక మహిళ యజమానిగా మారడం వారెవరికీ ఇష్టం ఉండదని అప్పుడు అర్థమైంది. అసలు నన్ను వారు నిర్మాణశిల్పిగా అంగీకరించలేదు. నిరాశగా అనిపించేది. కానీ, నా డిజైన్ ప్రకారమే పనిచేయాల్సి ఉంటుందని నా నిర్ణయాన్ని సున్నితంగానూ, అంతే కచ్చితంగానూ తెలియజేశాను. అక్కడ నుంచి ఆర్కిటెక్ట్‌గా ఎదగడానికి నన్ను నేను మార్చుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ఆఫీస్‌లో నాకు, నా భర్తకు విడివిడిగా క్యాబిన్లు ఉండేవి. క్లయింట్స్ వచ్చినప్పుడల్లా నా సలహా తీసుకోవాలని నా భర్త తరచూ వారికి చెప్పాల్సి వచ్చేది. తీసుకున్నప్రాజెక్ట్ పూర్తి చేయడం పట్ల పూర్తి శ్రద్ధ పెట్టేదాన్ని. కానీ వచ్చిన వాళ్లు మాత్రం 'మిస్టర్ విపుల్ వర్షిణే ఎప్పుడు వస్తారు' అని అడిగేవారు. నేనే విపుల్ అని, ఆర్కిటెక్ట్ అని తెలిసి ఆశ్చర్యపోయేవారు. 200 భవనాల జాబితా.. భవన నిర్మాణంలో నా వర్క్‌ని కొనసాగిస్తూనే లక్నోలోని చారిత్రక కట్టడాలపై, వాటి పరిరక్షణ గురించిప్రాజెక్ట్ వర్క్ చేశాను. అక్కడి వారసత్వ కట్టడాల పట్ల ఎలాంటి జాగ్రత్తలూ తీసుకోవడం లేదని తెలుసుకొని దాదాపు 200 భవనాల జాబితాను తయారు చేశాను. ఆ జాబితాను పురావస్తు శాఖకు అప్పగించాను. ఆ సమయంలోనే 500 పేజీల ఆప్రాజెక్ట్ వర్క్‌ని పుస్తకంగా తీసుకువస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్న సన్నిహితుల సలహాతో బుక్‌గా తీసుకువచ్చాను. అలా రచనా ప్రపంచంలోకి అడుగుపెట్టాను. ఇప్పటి వరకు మన దేశ వారసత్వ సంపదపైన ముఖ్యంగా లక్నో సంస్కృతి, వారసత్వ నగరం, చరిత్ర ద్వారా నడక, మ్యూజింగ్స్ ఇన్ బెనారస్, ఎ కెలిడోస్కోప్ ఆఫ్ ది హార్ట్, లక్నో ఎ ట్రెజర్ పేర్లతో 5 పుస్తకాలు ప్రచురిత మయ్యాయి. ఇటీవలే అయోధ్యకు సంబంధించి ఎ వాక్ త్రూ ది లివింగ్ హెరిటేజ్ ప్రచురితమైంది. 'షామ్ ఎ అవద్ పుస్తకంలో లక్నో సంస్కృతిపై స్కెచ్‌లు కూడా వేశాను. లక్నోలోని చికంకారీ ఎంబ్రాయిడరీ, ఈ నగరంలోని వీధులు, మార్కెట్ల గురించి ప్రస్తావించాను. లక్నో ఇన్‌టాక్‌కి కన్వీనర్‌గా ఉన్నాను. లేహ్ విమానాశ్రయం .. ఓ సవాల్! 2018లో లేహ్ ఎయిర్‌పోర్ట్ డిజైన్ చేసే అవకాశం వచ్చింది. ఈప్రాజెక్ట్ నాకు అత్యంత సవాల్‌గా ఉండేది. ఎందుకంటే అక్కడ భూమి, పర్యావరణం చాలా భిన్నంగా ఉంటాయి. పర్వతాల కారణంగా భూభాగం చాలా తేడాగా ఉంటుంది. విమానాశ్రయం అరైవల్, డిపార్చర్ లాంజ్‌ల మధ్య 3 అంతస్తుల వ్యత్యాసం ఉంది. అక్కడ లగేజీ బెల్ట్ రివర్స్ చేయాల్సి వచ్చింది. ఉష్ణోగ్రత చాలా తక్కువ కాబట్టి, ఎయిర్ కండీషనర్లలో ఉపయోగించే ద్రవం ఘనీభవన స్థానం కంటే తక్కువగా ఉంది. అలాంటప్పుడు ప్రత్యేక రసాయనాలను ఉపయోగించి, దానిని ఏర్పాటు చేశాను. లేహ్‌లో అనేక బౌద్ధ విహారాలు ఉన్నాయి. ప్రవేశం ద్వారం వద్ద 30 అడుగుల ఎత్తైన బుద్ధుని విగ్రహాన్ని ఉంచాను. అక్కడి స్థానిక సంస్కృతి, కళ, హస్తకళలను దృష్టిలో ఉంచుకుని రంగు రంగుల వలలు,ప్రార్థన చక్రాలను ఏర్పాటు చేయించాను. అయోధ్య విమానాశ్రయం పనిప్రారంభించినప్పుడు అక్కడ మహంతులు, సాధువులను కలుస్తూ ఉండేదాన్ని. ఎందుకంటే అక్కడి నిర్మాణాన్ని బాగా అర్థం చేసుకోవాలి, సరైన సమాచారం కోసం చాలా పుస్తకాలు చదివాను. వివిధ వృత్తులలో ఉన్న వ్యక్తులతో మాట్లాడాను. దీంతో అయోధ్యపై నాకు ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ఆ తర్వాత దానినే పుస్తకంగా తీసుకు వచ్చాను. ఒక సృజనాత్మక వ్యాపకం నన్నూ నా దిశను మార్చింది. సవాల్‌గా ఉన్న రంగంలో సమున్నతంగా నిలబడేలా చేసింది. ఏ రంగం ఎంచుకున్నా అందులో మనదైన ముద్ర తప్పక వేయాలి. అప్పుడే, ఎక్కడ ఉన్నా సరైన గుర్తింపు లభిస్తుంది' అని వివరిస్తారు విపుల్ వర్షిణే.

## విజయాలకు తను ఒక 'ల్యాండ్ మార్క్'..



సంపన్న కుటుంబ నేపథ్యం లేని మిక్కీ జగ్తియాని 'ల్యాండ్‌మార్క్'తో ఒక్కోమెట్టు ఎక్కుతూ ప్రపంచ కుబేరుల సరసన నిలిచాడు. భర్త అడుగు జాడల్లో నడిచి వ్యాపార నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని 'ల్యాండ్ మార్క్'కు తనదైన మార్క్ జోడించి ఆ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించింది. తాజాగా.. ఫోర్బ్స్ న్యూ బిలియనీర్స్ 2024 జాబితాలో చోటు సాధించింది.రేణుకా జగ్తియాని నేతృత్వంలోని దుబాయ్ చెందిన రిటైలింగ్ దిగ్గజం 'ల్యాండ్‌మార్క్' 21 దేశాలలో పాదరక్షల నుంచి గృహోపకరణ వస్తువుల వరకు వివిధ బ్రాండ్‌లతో విజయపథంలో దూసుకుపోతుంది. హాస్పిటాలిటీ బిజినెస్‌లో కూడా గెలుపు జెండా ఎగరేసింది. ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలతో ముందుకువెళ్లే రేణుక మిడిల్ ఈస్ట్, ఇండియా, ఆగ్నేయాసియాలోని కీలక మార్కెట్‌లలో రాబోయే కాలంలో వందలాది స్టోర్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఎలాంటి వ్యాపార అనుభవం లేని రేణుక 1993లో ల్యాండ్‌మార్క్ గ్రూప్‌లోకి అడుగు పెట్టింది. 'ఇది సాధ్యమా!' అనుకునే వాళ్లు సందేహాల దగ్గరే తచ్చాడుతారు. 'కచిత్చంగా సాధ్యమే' అనుకునే వాళ్లు ముందుకు దూసుకుపోతారు. రేణుక రెండోకోవకు చెందిన మహిళ. వేగంగా వ్యాపార నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవడమే కాదు ఫాస్ట్-ఫ్యాషన్ బిజినెస్ 'స్ప్లాష్'తో తనదైన ముద్ర వేసింది. 'స్ప్లాష్' పదకొండు దేశాలలో 200 స్టోర్స్ వరకు విస్తరించింది. మన దేశంలో 1999లో లైఫ్‌స్టైల్, హోమ్ సెంటర్ అండ్ మాక్స్‌లాంటి అయిదు ఫార్మట్స్‌లో ప్రస్థానం ప్రారంభించి 900 స్టోర్స్‌లో విస్తరించింది ల్యాండ్‌మార్క్. 2017లో రేణుక ల్యాండ్ మార్క్ గ్రూప్ చైర్‌పర్సన్, సీయీవోగా బాధ్యతలు స్వీకరించింది. రేణుక భర్త మిక్కీ జగ్తియాని సౌత్ ఆఫ్రికా ఇమిగ్రెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని బహ్రెయిన్‌లో బేబీ ?డక్ట్స్ స్టోర్‌ను మొదలుపెట్టాడు. అక్కడినుంచిప్రారంభమైన బుడి బుడి అడుగుల వ్యాపారం 'ల్యాండ్‌మార్క్' రూపంలోఎక్కడికో వెళ్లింది. భర్త నిర్మించిన వ్యాపార సామ్రాజ్యాన్ని చెక్కుచెదరకుండా నిలబెట్టడం అంత సులువు కాదు. కాని ఎక్కడా రేణుక వెనకడుగు వేయలేదు. అయితే ప్రపంచంలోని ఎన్నో కంపెనీలపై పడినట్లే కోవిడ్ సంక్షోభ ప్రభావం 'ల్యాండ్‌మార్క్' పై పడింది. రెండు నెలలకు పైగా స్టోర్స్ అన్నీ క్లోజ్ అయిపోయాయి. ఆ తరువాత మెల్లమెల్లగా కొత్త గైడ్‌లైన్స్‌తో తెరుచుకోవడం మొదలైంది. 'విపత్కరమైన పరిస్థితుల్లో ఆపరేషనల్‌ప్రాసెస్‌లో ర్యాపిడ్ చేంజెస్ చేశాము. ఉద్యోగుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాం. క్వారంటైన్‌లో ఉన్న ఉద్యోగులు లేదా వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించాం, వారిలో ధైర్యం నింపాం. ఆఫీస్, స్టోర్ ఉద్యోగుల కోసం ప్రత్యేక వసతి ఏర్పాటు చేశాం. ఉద్యోగుల కోసమే కాదు కోవిడ్ బాధితుల కోసం మా ఫౌండేషన్ తరపున ఎన్నోరకాల సేవాకార్యక్రమాలు చేపట్టాం' అంటూ ఆ రోజులను గుర్తు తెచ్చుకుంటుంది రేణుక. రేణుక జగ్తియాని భర్త మిక్కీ జగ్తియాని 71 సంవత్సరాల వయసులో చనిపోయారు. కొన్ని సంవత్సరాల క్రితం ఒక రిపోర్టర్ ఆయనను 'మీ నెక్స్ ?న్ ఏమిటి?' అని అడిగాడు. దీనికి మిక్కీ జగ్తియాని చెప్పిన జవాబు.. 'నా గురించి నేను పూర్తిగా తెలుసుకోవడానికి ఎక్కువ సమయం గడపాలనుకుంటున్నాను. వ్యాపార సంబంధిత విషయాల గురించి కాకుండా నేనెవరిని? జీవితపరమార్థం ఏమిటి? లాంటి విషయాల గురించి ఆలోచిస్తుంటాను. వ్యాపార లాభాలే కాదు జీవితానికి సంబంధించిన ఎన్నో అంశాలలో ఆనందం దొరుకుతుంది' భర్త అడుగుజాడల్లో నడిచి, వ్యాపార నైపుణ్యాన్నే కాదు సేవాదృక్పథాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని వ్యాపారంతో పాటు సేవాకార్యక్రమాలకు కూడాప్రాధాన్యత ఇస్తోంది. భర్త అడుగుజాడల్లో నడిచి, వ్యాపారనైపుణ్యాన్నే కాదు సేవాదృక్పథాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని వ్యాపారంతోపాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తోంది.

## 'నిద్రాయోగం'! శారీరక ఆరోగ్యంపై నిద్ర ముద్ర ఇది..




అనేక యోగ ముద్రలు ఉన్నట్లే, 'యోగ నిద్ర' కూడా ఉంది. నిద్ర కూడా ఒక యోగమే." నిద్ర పట్టడం ఒక యోగం, బాగా నిద్రపోవడం ఒక భోగం, నిద్ర పట్టకపోవడం ఒక రోగం" అని చెప్పవచ్చు. ముఖ్యంగా మారిన పని సంస్కృతి (వర్క్ కల్చర్), వివిధ ఒత్తిళ్ల నేపథ్యంలో నిద్ర కొంతమందికి వరంగా, ఎక్కువమందికి శాపంగా మారి కొత్త కొత్త ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొందరికి నిద్ర ఎక్కువ కావడం, కొందరికి తగ్గిపోవడం ఈ మధ్యకాలంలో వచ్చిన ముఖ్య పరిణామంగా పరిశీలకులు భావిస్తున్నారు. మన జీవన గమనంపై, మానసిక, శారీరక ఆరోగ్యంపై నిద్ర వేసే ముద్ర చాలా గొప్పది. "కంటికి నిద్ర వచ్చునే? సుఖంబగునే రతికేళి?" అంటాడు శ్రీనాథ కవి సార్వభౌముడు ఒక సందర్భంలో. "మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా" అన్నాడు ఆధునిక కవి కొసరాజు రాఘవయ్య చౌదరి. ఇలా నిద్ర చుట్టూ అనేక మాటలు, చర్చలు, సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. 'నిద్ర' శరీరానికి సంబంధించిన ఒక విశ్రాంత స్థితిగా చెప్పినప్పటికీ, అది మనసుకు, మెదడుకు కూడా వర్తిస్తుందని చెప్పాలి. శరీరానికి విశ్రాంతి ఎంత అవసరమో, మెదడుకు కూడా అంతే అవసరం. అవయవాల అలసట తీర్చి, తిరిగి రెట్టింపు శక్తితో దైనందిన కార్యక్రమాలను చేపట్టడంలో నిద్ర పోషించే పాత్ర చాలా కీలకమైంది. మానవ జీవితంలో నిద్ర ప్రాథమిక అవసరమని, అది పౌరుల ప్రాథమిక హక్కు, అని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది. నిద్ర, నిశ్శబ్దం, విశ్రాంతి ఆరోగ్య రీత్యా మానవులకు తప్పనిసరి అవసరమని, నిశ్శబ్దం బంగారం లాంటిదని న్యాయస్థానాలు సైతం వ్యాఖ్యానించాయి. నిద్రపై అనేక పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన పరిశోధనల పరంగా చూస్తే, రోజుకు 8 గంటల కంటే తక్కువ నిద్ర పోయే వారిలో శారీరక సామర్థ్యం తక్కువగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ప్రతి సంవత్సరం మార్చి నెల మూడో శుక్రవారం నాడు 'ప్రపంచ నిద్ర దినోత్సవం' కూడా జరుపుకుంటున్నారు. సాధారణంగా పెద్దవాళ్ల కంటే చిన్నపిల్లలకు ఎక్కువ నిద్ర ఎంతో అవసరం. ఇది వారి శారీరక పెరుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నెలబాలుడు నుంచి వృద్ధుడి వరకూ నిద్ర పోవాల్సిన సగటు సమయంపై అనేక పట్టికలు విడుదలయ్యాయి. కానీ, పాటిస్తున్న వారిసంఖ్య పరిమితం మాత్రమే. ముఖ్యంగా, ఆధునిక జీవనశైలి నిద్రపై పెను ప్రభావాలను చూపిస్తోంది. నిద్రకు సంబంధమైన అంశాల్లో ఆహారం పాత్ర ఎంతో కీలకం. మెలటోనిన్ స్థాయిల్ని పెంచే ఆహారం వల్ల గాఢ నిద్ర పడుతుందని ఆస్టిన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు తాజాగా విడుదల చేసిన నివేదికలో వివరిస్తున్నారు. మన ఆలోచనా విధానంతో పాటు మనం తీసుకొనే ఆహార, పానీయాల బట్టి కూడా నిద్ర ఆధారపడుతుందని కొందరు శాస్త్రవేత్తలు నమ్ముతుంటారు. ఈ అంశం ఇంకా శాస్త్రీయంగా రుజువు కావాల్సిన అవసరం ఉంది. మెలటోనిన్ అనేది ఒక హార్మోన్. మనం తీసుకొనే ఆహారం.. నిద్రకు అత్యంత అవసరమైన మెలటోనిన్‌ను అనుకూలంగా, లేదంటే ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. దానికి అనుగుణంగా నిద్ర తీరు మారిపోతుంది. అమైనో ఆమ్లం(ట్రిప్టోఫాన్) ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల మెలటోనిన్ హార్మోన్ స్థాయిలు బాగా పెరుగుతాయి. తద్వారా నిద్ర బాగా పడుతుంది. విటమిన్-డి, మెగ్నీషియం, జింక్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు మంచి నిద్రకు ప్రేరకాలుగా నిలుస్తాయి. చేపలు, కివీ పండు, టార్ట్ చెర్రీలు నిద్ర పట్టడానికి ఎంతో ఉపయోగపడతాయి. పడుకునే ముందు గ్లాసు వేడి పాలు తాగితే మంచి నిద్ర పడుతుంది. ఇలా నిద్రకు - ఆహార, పానీయాలకు ఉండే సంబంధాలను నిపుణులు వివరిస్తున్నారు. నిద్రను - మత్తును వేరు వేరుగా చూడమంటున్నారు. (గుండెలు పిండే విషాదం : మరణానికి ఏర్పాట్లు చేసుకుంటున్న స్టార్ యాక్టర్) మద్యపానం వల్ల మెదడు చైతన్య రహితంగా మారి మత్తుగా అనిపిస్తుంది.అది మత్తే కానీ, నిద్ర కాదని వైద్యులు అంటున్నారు. నిద్ర విషయంలో నిర్దిష్ట సమయాలను పాటించడం కూడా ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. నేటి కాలంలో, పెరిగిన వృత్తుల వైవిధ్యం, వేళల నేపథ్యంలో సమయపాలన పాటించడం అందరికీ సాధ్యపడదు. వారి వారి వీలునుబట్టి నిద్ర వేళల విషయంలో క్రమశిక్షణను అనుసరించాల్సి ఉంటుంది. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్ నుంచి వచ్చే వెలుగులు కూడా హానికరం అని అంటున్నారు. నిద్రకు ఉపక్రమించే ముందు, పడక గదులలో వీటికి దూరంగా ఉండమని నిపుణులు చేసే సూచనలను గౌరవిస్తే మంచిది. వ్యాయామం, నడక, శారీరక శ్రమ, యోగాభ్యాసం, ధ్యానం, ప్రాణాయామం నిత్యం సాధన చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, మెదడుకు మేత వేసే పనులు చేయడం కూడా నిద్రపై మంచి ప్రభావాన్ని చూపిస్తాయని తరచూ మనం వింటున్నాం. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ఎంత ముఖ్యమో ఈ కరోనా కాలంలో బాగా ప్రచారంలో ఉంది. నిద్ర అందుకు ఎంతో ఉపయోగపడుతుంది. నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలన్నా, మంచి నిద్ర అవసరం. నిద్ర తగ్గితే కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 'నిద్ర ఒక చిత్తవృత్తి'గా పతంజలి యోగ సూత్రాలు చెబుతున్నాయి. ఆహారంతో పాటు మనసును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన నిద్రకు శరీరం అలవాటు పడుతుందని యోగాచార్యులు సూచిస్తున్నారు. నిద్ర ఎంతసేపు పొయ్యామన్నదాని కంటే? ఎంత బాగా నిద్ర పోయామన్నదే ముఖ్యం. 'నిద్రించడం' ఒక కళగా భావిస్తే అన్నీ సర్దుకుంటాయి. యోగం, భోగం, ఆరోగ్యం అన్నీ కలిసి వస్తాయి.

## ఇలా మాత్రం 'చెవి'ని శుభ్రం చేయకండి..

పెరుగుతున్న కాలుష్యానికి ఆరోగ్య సమస?ృలు కూడా అధికమవుతున్నాయి. మనకు తెలియకుండానే రోగాల బారిన పడుతున్నాం. ఈ కాలుష్యానకి చెవి, ముక?్కు, కంటి సమస్యలు నిత్యం వెంటాడుతున్నాయి. చెవి విషయానికొస్తే, చిన్న పిల?ల్లోనే కాకుండా పెద్దవారిలోనూ వినికిడి లోపం పెరుగుతంది. వాటికి కారణాలు కూడా చాలా ఉన్నాయి. మరి చెవిని కాపాడడంలో.. చేయాల్సిన జాగ్రత్తలను చూద్దాం.

చెవులను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలివి..

పల్లెటూళ్లలో వేసవి సెలవులు రాగానే ఈత నేర్చుకోవడం కోసం పిల్లలు నీటి కుంటలు, చెరువులకు వెళ్తుంటారు. చెరువుల్లోని మురికి నీరు చెవుల్లోకి చేరి ఇన్ఫెక్షన్లు రావచ్చు. అందువల్ల ఈత నేర్చుకోవాలనుకునే పిల్లలు పరిశుభ్రమైన నీళ్లలోనే దిగాలి. చెవులను శుభ్రం చేయడానికి కొందరు గోరువెచ్చగా కాచిన కొబ్బరి నూనె, ఆముదం చెవుల్లో పోస్తారు. ఇలా ఎట్టిపరిస్థితుల్లోనూ చేయకూడదు. అపరిశుభ్రమైన నీటితో తయారు చేసే ఐస్‌క్రీముల వంటివాటితో గొంతుకు సంబంధించిన ఇన్ఫెక్షన్లు వస్తాయి. అవే ఇన్ఫెక్షన్లు చెవులకూ సోకే ప్రమాదం ఉంది. కాబట్టి చెవి, గొంతు, ముక్కు.. భాగాల్లో ఎక్కడ ఇన్ఫెక్షన్ కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా పిల్లల విషయంలో ఈ జాగ్రత్తను మరింతగా పాటించాలి. పై జాగ్రత్తలు పాటించాక కూడా.. గులివి, చీము వంటి సమమస్యలతో పాటు.. చెవిపోటు ఎక్కువగా వస్తున్నా, సరిగా వినిపించకపోయినా.. వీలైనంత త్వరగా ఈఎన్‌టీ వైద్యనిపుణులను సంప్రదించాలి.



# ఆంధ్రప్రదేశ్

## ఏడుగురు మత్స్యకారులు క్షేమం

**- పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురూ సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ**

**- మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: మంత్రి అచ్చెన్నాయుడు**



అమరావతి, ఆగస్టు 26: కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కావడం పట్ల వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారని, వారిని త్వరగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ నెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్ర వేటకు వెళ్లారని మంత్రి తెలిపారు. నిర్ణీత సమయంలో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించి, మత్స్యకారుల ఆచూకీ కోసం ఎలాంటి ఆలస్యం చేయకుండా అన్ని విధాలుగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్ధ అభినందనీయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని, నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కేంద్ర అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం సముద్రం, గగనతలం నుంచి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు, బోటు ఎలా తప్పిపోయింది, ఏ మార్గంలో ప్రయాణించి ఉండవచ్చు, ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉండే అవకాశం ఉందన్న అంశాలపై అన్ని కోణాల్లో పరిశీలన జరిపామని మంత్రి తెలిపారు. బోటులో సాంకేతిక సమస్య తలెత్తి ఉండే అవకాశం సహా ప్రతి అంశాన్ని నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో సమన్వయంతో పరిశీలించామని చెప్పారు. గాలి దిశ, వేగం, సముద్ర ప్రవాహాలు, బోటు డ్రిఫ్ట్ అయ్యే అవకాశం వంటి అంశాలను కూడా శాస్త్రీయంగా విశ్లేషించి, బోటు పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండవచ్చన్న అంచనాతో ఆ ప్రాంతంలోని కోస్ట్‌గార్డ్ యూనిట్లు, స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేశామని మంత్రి తెలిపారు. ఈ సమన్వయ కృషి ఫలితంగానే శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ సమీపంలో బోటును గుర్తించి, అందులోని ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా రక్షించగలిగామని చెప్పారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో క్షేమంగా ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడించామని చెప్పారు. మత్స్యకారులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ఒఖ ఖీఉూ, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జాయింట్ డైరెక్టర్, అల్లవరం ఈఆూతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషిని మంత్రి అభినందించారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు. మత్స్యకారుల ఆచూకీ కోసం మొదటి నుంచి చివరి వరకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించింది. ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారనే శుభవార్త రావడం ఎంతో సంతోషంగా ఉంది అని మంత్రి అన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మత్స్యకారులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## బిసిలపై జగన్ మొసలి కాన్నీరు

**రాజకీయంగా వారిని మోసం చేసన ఘనత జగన్‌ది**

**రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్**

అమరావతి,ఆగస్ట్26 : తమ జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌కు చెక్ పెట్టేందుకు బీసీలు ఏకమవుతున్నారని రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ అన్నారు. బీసీలను రాజకీయంగా ఉపయోగించుకుని మోసం చేస్తే రాష్ట్రంలో వైకాపాను లేకుండా చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ నుంచి బ్యాక్‌బోన్ క్లాస్‌గా మారిందన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలను బెస్ట్ క్లాస్‌గా తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. జగన్ హయాంలో బీసీ రిజర్వేషన్లు కుదించి దాదాపు 16 వేల మందికి రాజకీయ అవకాశాలను దూరం చేశారని ధ్వజమెత్తారు. బీసీలపై ఊచకోతలు, తెదేపా బీసీ నాయకులపై అక్రమ కేసులు వైకాపా హయాంలోనే జరిగాయని మండిపడ్డారు. వైకాపాలో బీసీ నాయకులు బానిస బతుకులు బతికారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీకి, బీసీలకు విడదీయరాని బంధం ఉందని, తెలుగుదేశం అంటే తమ పార్టీ అని బడుగు బలహీన వర్గాలు గర్వంగా చెప్పుకొంటున్నాయని చింతకాయల విజయ్ అన్నారు.

## జెన్‌జి యువతతో కోటంరెడ్డి భేటీలు

**అభినందించిన మంత్రి లోకేశ్**

నెల్లూరు,ఆగస్ట్26 : జెన్-జీ యువతతో నిరంతరం మమేకమై వారి ఆశయాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత అభిప్రాయాల ఆధారంగా వారికి ప్రయోజనం చేకూర్చేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిర్వహిస్తున్న 'జెన్-జీ యువతతో మాటామంతి' కార్యక్రమంపై లోకేశ్ ట్వీట్ చేశారు. యువతతో జరగనున్న ఆసక్తికరమైన, ఆలోచనాత్మకమైన భావ వినిమయ కార్యక్రమం కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు. యువత ఆకాంక్షలు అర్థం చేసుకోవడానికి, వారికి ప్రయోజనకరంగా కార్యక్రమాలు నిర్వహించడానికి నిరంతర సంప్రదింపులు జరపాలని లోకేశ్ సూచించారు. మంత్రి లోకేశ్ దార్శనికతతో ప్రేరణ పొంది, తర్వాతి తరం ఆలోచనలు, ఆకాంక్షలు, అంచనాలు తెలుసుకునేందుకు జెన్ జీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే సీఎం లక్ష్యం

**అసెంబ్లీ భవన రూపకల్పనపై నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు**

**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందెండ్ల మనోహర్**



అమరావతి, ఆగస్టు 26 : ప్రపంచంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీ మనోహర్ తెలిపారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా రాజధానిలోని శాసనసభ భవనాన్ని అత్యున్నత ప్రమాణాలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించేందుకు రూపకల్పనపై కీలక చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగిన తదుపరి మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న శాసనసభ భవనానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పలు అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. శాసనసభ భవనం పైన ప్రత్యేక టవర్‌ను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి అమరావతి రాజధాని మొత్తాన్ని వీక్షించేలా నిర్మాణ రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో నియోజకవర్గాల డీలిమిటేషన్ వల్ల ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా భవన డిజైన్లను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 265 శాసనసభ స్థానాలు, 110 శాసనమండలి స్థానాలకు అనుగుణంగా శాసనసభ భవనాన్ని డిజైన్ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రజలు శాసనసభను సందర్శించినప్పుడు రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసన ప్రక్రియపై అవగాహన కలిగేలా, వారికి మంచి అనుభూతిని అందించే విధంగా ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గవర్నర్ ప్రసంగించే సందర్భాల్లో శాసనసభ, శాసనమండలి ఉభయ సభల సభ్యులందరూ ఒకే చోట కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేసే విధంగా డిజైన్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణం పూర్తిగా ఆధునిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, పైభాగంలో పచ్చదనంతో కూడిన గార్డెన్ తరహా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలన్నది సీఎం ఆలోచనగా మంత్రి వెల్లడించారు. అలాగే మంత్రులు, విప్‌లు, కమిటీ చైర్మన్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు అవసరమైన మెరుగైన సదుపాయాలు కల్పించేలా శాసనసభ భవన రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన కార్యనిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన మౌలిక సదుపాయాలు, పచ్చదనం ఈ అంశాల సమన్వయంతో అమరావతి శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## అమరావతి శాసనసభ భవనానికి ప్రపంచస్థాయి రూపకల్పన

**నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు**

అమరావతి, ఆగస్టు 26 : రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్స్‌లోని శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఆధునిక వాస్తుశిల్పం తెలుగు సంస్కృతి సమ్మేళనంగా, రాష్ట్ర ప్రజాస్వామ్య వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా శాసనసభ భవన డిజైన్, నిర్మాణ ప్రణాళిక, ఇంటీరియర్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, సుస్థిర నిర్మాణ విధానాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై ప్రముఖ అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, సంస్థ ప్రతినిధులతో పాటు సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఏ.వి. రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ భవనం ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి, కళా వారసత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఆధునిక అభివృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపకల్పన చేయడంపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక వాస్తుశిల్ప సౌందర్యంతో పాటు, భవనం వినియోగించే ప్రతి వర్గానికి సౌకర్యవంతంగా, సమర్థవంతంగా ఉండేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు. శాసనసభ సముదాయంలో గౌరవ ముఖ్యమంత్రి ఛాంబర్, గౌరవ శాసనసభ స్పీకర్ ఛాంబర్, డిప్యూటీ స్పీకర్ ఛాంబర్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ కార్యాలయం, బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశ మందిరం, మంత్రులు మరియు శాసనసభ్యుల కార్యాలయాలు, వివిధ శాసనసభ కమిటీల సమావేశ మందిరాలు తదితర విభాగాలను సమగ్రంగా ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు. అదేవిధంగా ప్రధాన సభా మందిరం కమిటీ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్స్, శాసనసభ్యుల లాబీలు, ప్రోటోకాల్ ప్రాంతాలు, మీడియా సెంటర్, ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్, మీడియా వర్క్‌స్టేషన్లు, మీడియా బ్రీఫింగ్ సదుపాయాలు, సందర్శకుల గ్యాలరీలు, పబ్లిక్ లాంజ్‌లు, విజిటర్స్ రిసెప్షన్ ప్రాంతాలు వంటి కీలక సౌకర్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించడంపై ప్రతినిధులతో అభిప్రాయాలు పంచుకున్నారు. శాసనసభ కార్యకలాపాలను ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు ఆడియో విజువల్ వ్యవస్థలు, డిజిటల్ ఓటింగ్, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, ఆధునిక కమ్యూనికేషన్ నెట్‌వర్క్, లైవ్ టెలికాస్ట్, బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలు, డిజిటల్ శాసన వ్యవస్థలు వంటి సాంకేతిక మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, సందర్శకుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రవేశ మార్గాలు, ప్రోటోకాల్ మూవ్‌మెంట్, యాక్సెస్ కంట్రోల్, భద్రతా జోన్లు, పార్కింగ్, డ్రాప్ ఆఫ్, పికప్ ప్రాంతాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వ్యవస్థలు వంటి అంశాలను డిజైన్‌లో సమర్థవంతంగా సమన్వయం చేయాలని చర్చించారు. అంతర్గత రూపకల్పనలో సభా మందిరం, ముఖ్యమంత్రి మరియు స్పీకర్ ఛాంబర్లు, మంత్రులు?శాసనసభ్యుల కార్యాలయాలు, ఃంఅ సమావేశ మందిరం, ఇతర కమిటీ హాళ్లు, మీడియా సెంటర్ తదితర విభాగాలకు తగిన గౌరవం, సౌకర్యం, కార్యాచరణ సామర్థ్యం కల్పించడంతో పాటు, తెలుగు సంస్కృతి, కళలు, శిల్పకళ, చారిత్రక వారసత్వాన్ని ఆధునిక వాస్తుశిల్పంతో మేళవించేలా ఇంటీరియర్ డిజైన్ రూపొందించడంపై ప్రత్యేకంగా చర్చించారు. అన్ని వర్గాల ప్రజలకు సులభమైన వినియోగాన్ని కల్పించేలా ప్రమాణాలు, ర్యాంపులు, లిఫ్టులు, ఆధునిక సానిటేషన్ సదుపాయాలు, సులభమైన అంతర్గత రాకపోకల మార్గాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే సమయంలో సహజ కాంతి గాలి ప్రసరణ, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ, పర్యావరణహిత నిర్మాణ విధానాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు వంటి సుస్థిరత అంశాలను కూడా డిజైన్‌లో అంతర్భాగం చేయాలని చర్చించారు. భద్రతకు సంబంధించి అఉఎ నిఘా, యాక్సెస్ కంట్రోల్, ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర ఆధునిక వ్యవస్థలను సమగ్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో వివరించారు. అమరావతిని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, శాసనసభ భవనం కేవలం పరిపాలనా నిర్మాణంగా కాకుండా రాష్ట్ర ప్రజాస్వామ్య స్ఫూర్తికి, తెలుగు సంస్కృతి?వారసత్వానికి, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలకు చిరస్థాయి ప్రతీకగా నిలిచేలా నిర్మాణ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో దృష్టి సారించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా... తెలుగు సంస్కృతికి అద్దంగా... ఆధునిక ఆంధ్రప్రదేశ్ ప్రగతికి చిరునామాగా... అమరావతి శాసనసభ భవనం రూపుదిద్దుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## ఎల్‌నినోపై చర్చకు ఎందుకు రాలేదు

**అసెంబ్లీకి వస్తే నిజాలు తెలుస్తాయని భయం**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి,ఆగస్ట్26 : ఎల్‌నినోపై అసెంబ్లీలో చర్చకు వస్తే వైకాపా ఐదేళ్ల పాలనలోని వాస్తవాలు బయటపడతాయనే జగన్ సభకు రాకుండా ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. చంద్రబాబు ముందుచూపుతో జలాశయాల్లో నీటిని నిల్వ చేయడం వల్లే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటు న్నామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. గతంలో పట్టిసీమను విమర్శించిన జగన్.. ఇప్పుడు దాని ప్రయోజనాలను చూడాలన్నారు. రాయలసీమకు జగన్ ద్రోహం చేశారని, 102 టెండర్లు రద్దు చేశారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. బీసీలు బాగుపడటం ఆయనకు ఇష్టం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోతపై గతంలో పట్టించుకోని వ్యక్తికి ఇప్పుడు మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు. మద్యం రవాణా కుంభకోణంలో వైకాపా నేత కారుమూరి నాగేశ్వరరావు అడ్డంగా దొరికితే.. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ కార్డును వాడుతున్నారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మెప్పు కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ దోపిడీ, ధన దాహానికి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ పంపులు కాటాకు వేయాలని నాడు జగన్ మాట్లాడ లేదా? అని ప్రశ్నించారు. అదే పట్టిసీమ ప్రాజెక్టు ఎల్ నినో పరిస్థితుల్లో ఆదుకుంటోందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ముందు చూపు కారణంగా జలాశయాల్లో నీటిని నిల్వ చేయటం వల్ల క్లిష్ట పరిస్థితుల్ని సైతం ఎదుర్కోగలుగుతున్నామని చెప్పారు. జలవనరులపై జగన్ రెడ్డివి అవగాహన లేమి మాటలని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. రాయలసీమకు ద్రోహం చేసి ఇప్పుడు కపట ప్రేమ నటిస్తున్నారంటూ జగన్ రెడ్డి తీరును ఎండగట్టారు. తన రాజకీయ స్వార్థం కోసం 102 టెండర్లను రాయలసీమలో జగన్ రెడ్డి రద్దు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. జగన్ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం నిర్మాణ ఖర్చు పెరిగిందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని తట్టుకో లేకే జగన్ వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నాడని తెలిపారు. బీసీలు బాగు పడటం నచ్చని జగన్‌కు వారి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. సొంత కేసులకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించిన జగన్ బీసీ రిజర్వేషన్ల కోతను మాత్రం పట్టించుకోలేదన్నారు.

## ఏలూరు కుర్రోడు..ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి

**9 రాష్ట్రాలు... 4500 కిలోమీటర్లు...10 రోజులు...**

**ఐబీఆర్ అచీవర్స్ అవార్డు సాధించిన ఏలూరుకు చెందిన కదలి లక్ష్మీనారాయణ**

ఏలూరు, ఆగష్టు,26 : బైకింగ్ మీద ఉన్న అభిరుచి కలిగిన యువకుడు అదే అభిరుచితో కేవలం 10 రోజులలో 9 రాష్ట్రాలను 4500 కిలోమీటర్లు బైక్ పై చుట్టి ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ఐబీఆర్ అచీవర్స్ అవార్డును సాధించాడు. ఏలూరుకు చెందిన కదలి లక్ష్మీనారాయణ హైదరాబాద్ లోని బైకింగ్ కమ్యూనిటీ లో సభ్యుడు. బైక్ రైడింగ్ మీద ఉన్న అభిరుచితో బైకింగ్ కమ్యూనిటీ తరపున భరద్వాజ్, వినోద్ లతో కలిసి 2025, డిసెంబర్, 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుతూ దక్షిణ భారత తీర ప్రాంతాన్ని చుట్టి వచ్చారు. సుదీర్ఘ ప్రయాణం, వాతావరణ పరిస్థితులలో మార్పులు, రోడ్డు పరిస్థితులు వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని అనుకున్న సమయానికి పూర్తిచేశారు. ఈ యాత్రను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ - 2026 లో ఐబీఆర్ అచీవర్స్ గా గుర్తించింది. ఈ సందర్భంగా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధులు కదలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లకు సర్టిఫికెట్, మెడల్ ను ఇటీవల అందజేశారు. ఈ విజయంపై కదలి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బైక్ ప్రయాణం తమకు ఎన్నో మరచిపోలేని అనుభూతులు, అనుభవాలను అందించిందని, తమ కల నెరవేరిన క్షణం మరచిపోలేమన్నారు. తన ఈ విజయాన్ని తాను పుట్టిన ప్రాంతమైన ఏలూరుకు అంకితం చేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సాహసయాత్రలు చేపడతామని చెప్పారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి అవార్డును కదలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లను బంధువులు, మిత్రులు అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు బకాయిపడ్డ 8 వారాల డబ్బులు తక్షణం చెల్లించాలి

**- సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,**

**-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు**

ద్వారకాతిరుమల, ఆగస్టు 26 : ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బకాయిపడ్డ 8 వారాల కూలి డబ్బులు తక్షణం చెల్లించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డ్వామా అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) ద్వారకాతిరుమల మండల సమితి ఆధ్వర్యంలో తిమ్మాపురం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బికేఎంయు నాయకులు, సిపిఐ నాయకులు పరిశీలించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2005లో యూపీఏ వన్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ పేదలు పనులు లేని టైంలో వలసలు పోకుండా నివారించుటకు ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగపడ్డదని వారు పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని నిధులు కోతబెట్టుతూ నీరు కరుస్తుందని వారు తెలిపారు. 2025 చివరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి, గ్రామీణ పేదలకు అన్యాయం చేసిందని వారన్నారు. జిరాంజి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో సిపిఐ, బి కే ఎం యు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు తెలిపారు. బీకేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బకాయిపడ్డ కూలి డబ్బులను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఉపాధి హామీ అధికారులకు తెలియజేశారు.



# బికినీతో రక్షాబంధన్ యాడ్

విమర్శల వెల్లువతో సోషల్ మీడియా నుంచి తొలగింపు ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గీవా' ఇటీవల విడుదల చేసిన రక్షాబంధన్ ప్రకటన సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, పలువురు నెటిజన్లు మరియు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిందూ సంప్రదాయాలను, పవిత్రమైన రక్షాబంధన్ పండుగను తప్పుగా చిత్రీకరించేలా ఈ ప్రకటన ఉందంటూ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ పవిత్రతకు భంగం కలిగించేలా యాడ్ కంటెంట్ ఉందంటూ బ్రాండ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకత పెరగడంతో అప్రమత్తమైన 'గీవా' యాజమాన్యం తక్షణమే స్పందించింది. వివాదాస్పదమైన ఆ ప్రకటనను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, మీడియా మాధ్యమాల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదంపై వివరణ ఇస్తూ జీవా సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగలపై మాకు అత్యంత గౌరవం ఉంది. ఎప్పుడూ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవడాన్ని నమ్మే మా బ్రాండ్, ఈసారి ఆ ఆనందాన్ని పెంపుడు జంతువులకు కూడా విస్తరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను రూపొందించాము. అయితే, మా తాజా ప్రకటన సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలను అనుకోకుండా గాయపరిచినట్లయితే, అది మా ఉద్దేశం కానే కాదు. అందరి మనోభావాలను, నమ్మకాలను గౌరవిస్తూ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాము అని సంస్థ స్పష్టం చేసింది.





# ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన

నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# తమన్నా నటిస్తున్న ది వీవాన్ టీజర్ విడుదల

బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది వీవాన్'. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్దార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్దార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.








# సుహాస్ విలన్‌గా సముద్ర నేపథ్య కథతో మండాడి

కోలీవుడ్ నటుడు సూరి హీరోగా, టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'మండాడి'. సముద్రం నేపథ్యంలో రాబోతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను 'సెల్ఫీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. తమిళనాడులోని తీర ప్రాంతాలకు చెందిన సాంప్రదాయ బోట్ రేస్ పోటీల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సముద్రం నేపథ్యంలో సాగే హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇందులో సూరి సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తెలుగు నటుడు సుహాస్‌తో పాటు ప్రముఖ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఈ సినిమా కోసం హీరో సూరితో పాటు నటుడు సుహాస్ ఎలాంటి బాడీ డబుల్స్ లేకుండా సముద్రంలో రిస్కీ యాక్షన్ సన్నివేశాలు, బోట్ రేస్ సీక్వెన్స్‌లలో చాలా కష్టపడి నటించినట్లు తెలుస్తుంది.

# మరో మాఫియా డాన్ కథ




## యశ్ టాక్సిక్ మూవీ విశ్లేషణ

కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా అనగానే 'టాక్సిక్'పై దేశవ్యాప్తంగా అంచనాలు మొదలయ్యాయి. దానికి తగ్గట్టే ఈ సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై ఆసక్తిని పెంచాయి. భారీ తారాగాణంతో, హాలీవుడ్ స్థాయి అత్యున్నత సాంకేతిక విలువలతో, ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో బుధవారం 'టాక్సిక్' విడుదలైంది. గంగా (నయనతార), రాయ(యశ్) అక్కాతమ్ముళ్లు. చిన్నతనంలోనే అమ్మానాన్న దూరం కావడంతో రాయను గంగే అమ్మగా మారింది. తన జీవితాన్ని పణంగా పెట్టి మరీ తమ్ముడ్ని పెంచి పెద్ద చేసింది. చిన్నతనం నుంచీ నేర ప్రపంచంలోనే పెరిగి పెద్ద కావడంతో ఇద్దరూ నేరప్రవృత్తితోనే ఎదుగుతారు. గోవా నేరసామ్రాజ్యానికి తన తమ్ముడ్ని అధిపతిగా చూడాలనుకుంటుంది గంగ. అందుకోసం అప్పటికే గోవాను ఏలుతున్న ఓ మాఫియా డాన్‌తో చేతులు కలుపుతుంది. ఆ గ్యాంగ్‌లో రాయ కీలకమైన వ్యక్తిగా ఎదుగుతాడు. మాఫియా డాన్ కూతురు రెబెక్కా(తార సుతారియా) రాయకు చేరువవుతుంది. ఇద్దరూ ఒకటవుతారు. మరోవైపు ప్రత్యర్థుల దాడులు, ప్రతిదాడులతో కథ సాగుతూ ఉంటుంది. ఇంతలో రాయకు రాయల్ సర్కస్‌లో పనిచేసే నాడియా(కియారా అద్వానీ) పరిచయం అవుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఇద్దరూ ఒకటవుతారు. ఈ క్రమంలో నాడియా గర్భవతి అవుతుంది. తన కూతురుని కాదని వేరొక అమ్మాయితో రాయా తిరుగుతున్నాడని తెలిసి మాఫియా డాన్ మండిపడతాడు. ఈ క్రమంలో జరిగిన కలామటీలో ఆ మాఫియా డాన్ రాయ్ చేతులో హతుడవుతాడు. అనుకోని పరిస్థితుల్లో శత్రువుల చేతుల్లో రాయా అక్క గంగ, రాయా ప్రేయసి నాడియా చిక్కుకుంటారు. కడుపులో ఉన్న బిడ్డను చంపుతామని బెదిరించి, నాడియా చేతులతోనే గంగను దండగులు చంపిస్తారు. అక్క చావుకు కారణమైన ప్రియురాలిని రాయ క్షమించాడా? శిక్షించాడా? నాడియా జీవితం ఎలాంటి మలుపు తీసుకున్నది? అక్క కోరిక ప్రకారం రాయా గోవా మాఫియా సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. కేజీఎఫ్'లో ఎలాగైతే నేర ప్రపంచంలో పెరిగి, డాన్‌గా ఎదుగుతాడో.. ఇందులోనూ దాదాపుగా అంతే. అదే ధోరణిలో కథ సాగింది. అందులో అమ్మ సెంటిమెంట్. ఇందులో అక్క సెంటిమెంట్. తప్పు చేసిన ఓ తండ్రి మానసిక వేదనే ఈ సినిమా కథ అని చెప్పొచ్చు. సినిమా ప్రథమార్థం సాధారణ మాఫియా సినిమాలా అనిపించినా, ద్వితీయార్థం మాత్రం కథ కొత్త మలుపు తీసుకుంటుంది. ఆ మలుపుకు సంబంధించిన సంఘర్షణ ఆడియన్‌కి కొత్తగా అనిపిస్తుంది. ఏదేమైనా అసలు కథ కంటే యాక్షన్ అంశాలకే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్టు అనిపిస్తుంది. ఆద్యంతం నరుక్కోవడాలు, చంపుకోవడాలు, కాల్చుకోవడాలు, మధ్య మధ్య ఇంటిమేటెడ్ సీన్స్. కుటుంబ ప్రేక్షకులకు కలిసి చూసేలా అయితే సినిమా లేదు. యశ్ ఇందులో తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశాడు. యశ్ అక్క గంగగా నయనతార కథలో ప్రాధాన్యత గల పాత్రను పోషించింది. ఇందులో ఆమె యాక్షన్ సీక్వెన్స్ కూడా అదరగొట్టింది. ఇక కియారా అద్వానీ భావోద్వేగపూరితమైన పాత్ర పోషించింది. చక్కగా అభినయించింది. తారా సుతారియా, రుక్మిణీ వసంత్ పాత్రలు గ్లామర్‌కే పరిమితం అయ్యాయి. చెప్పుకోదగ్గ కథ కాదు. మేకింగ్ మాత్రం బావుంది. గీతూ మోహన్‌దాస్ స్క్రీన్‌ప్లేను అర్థం చేసుకోవడం సగటు ప్రేక్షకుడికి కష్టమే. మొత్తం కథ, కథనం విషయంలో కాస్త జాగ్రత్త తీసుకుంటే బావుండేది. నిర్మాతలు డబ్బులు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. ఖర్చుపెట్టిన ప్రతి పైసా తెరపై కనిపించింది. ఇక రవి బస్రూర్ నేపథ్య సంగీతం బావుంది. కెమెరా వర్క్ కూడా బావుంది. మొత్తంగా సాంకేతికంగా సినిమా బావుంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com